ANDHRA JYOTI, Vijayawada Regd. No. 375 ★★★ Telephone : 1343

File Copy
Dept. of Information & Public Relation, Hyd.

చందాలు

	సంవత్సరానికి	నెలకొకసారి
	రూ. నయా పై.	రూ. నయా పై.
పండిత్రీరాజీ	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

మనీఆర్డరు పంపేటప్పుడు :
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334. విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు 120110

ప్రాసెస్ బ్లాకులు
ఆఫ్‌టోన్ లైన్ బ్లాకులు సకాలంలో చేసిఇవ్వగలము
ఆంధ్రజ్యోతి
పో. బా. నెం. 334. విజయవాడ-2

సంపుటి 2 :: సంచిక 354 | విజయవాడ, జూన్ 28, 1962 గురువారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

"గోదావరి నదిపై వెంటనే బరాజ్ నిర్మాణం జరగాలి"

దీనికి కాగల వ్యయంలో నాల్గవవంతును ప్రజలే భరించగలరని అసెంబ్లీలో బడ్జెటుపై చర్చలో కాంగ్రెస్ సభ్యుని సూచన

రాయలసీమలో క్షామనివారణకై చర్యలు గైకొనాలని ప్రతిపక్ష ఉపనాయకుని అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 27—

గోదావరి నదిపై వెంటనే బరాజ్‌ను నిర్మించాలని, దీనికి కాగల పదహారు కోట్ల వ్యయంలో నాలుగు కోట్లు భరించడానికి ప్రజలు సిద్ధంగావున్నారని నేడు అసెంబ్లీలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పరకాల శేషావతారం చెప్పారు.

నేడు బడ్జెటుపై అసెంబ్లీలో సాధారణ చర్చ ప్రారంభమైనది.

ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి చర్చను ప్రారంభిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దూరదృష్టిని ప్రదర్శించ లేకపోవడంవల్లనే రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడిందని విమర్శించారు.

వర్గక్రమం ప్రకారం రాష్ట్రాంగంలోని షెడ్యూలులో ఆంధ్రకు ప్రథమ స్థానం వున్నప్పటికీ పారిశ్రామికంగా మాత్రం మన రాష్ట్రం పదమూడవ స్థానంలో వున్నదని ఆయన అన్నారు.

సకాలంలో వివిధ పథకాలను తయారు చేసుకోలేకపోయినందువల్లనే ఈ విధంగా వెనుకబడిపోతున్నామని, దీనికి తోడు మన లోని తగాయిదాలవల్ల కేంద్రంలో మనకు విలువలేకుండా లేకుండాపోయిందని ఆయన అన్నారు

ఇప్పటికే రాష్ట్రం నూరు కోట్ల ఋణం చేసిందని ఈ మొత్తాన్ని ఫలితాల నివ్వని కార్యక్రమాలకై వెచ్చించి నందున వడ్డీ పెరిగిపోతున్నదని ఆయన చెప్పారు.

అప్పులు తీసికునేటప్పుడు ఆ విషయాన్ని అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చి, సరైన పథకాలను చేస్తే బాగుంటుందని ఆయన సూచించారు.

రాయలసీమలో శాశ్వతంగా క్షామ నివారణకై ప్రభుత్వం తగు చర్యలు గైకొనలేదని, తుంగభద్ర ఎగువకాల్వ నిర్మాణం జరిగితే క్షామాన్ని కొంతవరకు నివారింప వచ్చునని ఆయన పేర్కొన్నారు.

ప్రాజెక్టులకు శంకుస్థాపనలు

బడ్జెటులో కేటాయింపులు లేకపోయినా మంత్రులు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తున్నారని ఆయన అంటూ, ఎన్నికలముందు మంత్రులు ఎన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారో తాను సమాచారాన్ని కోరానని వెల్లడించారు.

పులివెందుల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని, కాని 1962-63 బడ్జెటులో దానికి సొమ్ము కేటాయింపు జరగకపోవడం ఆశ్చర్యంగా వున్నదని ఆయన అన్నారు.

నిర్బంధంగా శస్త్ర చికిత్సలు జరుగుతున్నదని, దీన్ని ఆపాలని శ్రీ నాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ (కాంగ్రెస్) ప్రసంగిస్తూ పెన్షనరీ అభివృద్ధికి సమగ్రమైన పథకం అవసరమని సూచించారు.

శ్రీ ఏ. సర్వేశ్వరరావు (కమ్యూనిస్టు) మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతం భూములకు పట్టాలిస్తే ప్రజలు వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి వీలవుతుందని చెప్పారు.

ఏలూరు నీటి సరఫరా పథకాన్ని ప్రభుత్వం సకాలంలో ఆమోదించనందుకు ఆయన విమర్శించారు.

శ్రీ బాలకృష్ణ (కాంగ్రెస్) ఉపన్యసిస్తూ సత్యవేడు తాలూకా అభివృద్ధికి కనీసం 25 లక్షలైనా కేటాయించాలని కోరారు.

శ్రీ ఎమ్. వి. రాఘవరావు (ఇండి) మాట్లాడుతూ పరిపాలనలో జరుగుతున్న జాప్యాన్ని ఆరికట్టాలన్నారు.

తూర్పుగోదావరి జిల్లాలో ఎరువుల పంపిణీ సక్రమంగా జరగడం లేదని, దీని వెనుక రాజకీయాల ప్రభావం కూడా కనిపిస్తున్నదని ఆయన ఆరోపించారు. ఏలేరు ప్రాజెక్టు నిర్మాణం శీఘ్రంగా జరిగేటట్టు చూడాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ పరకాల శేషావతారం (కాంగ్రెస్) ప్రసంగిస్తూ, గోదావరి నదిపై వెంటనే బరాజ్‌ను నిర్మించాలని సూచించారు. దీనికి పదహారుకోట్లు ఖర్చు కాగలదని, ఇందులో నాలుగు కోట్లు ప్రజలే భరించగలరని ఆయన అంటూ, ప్రభుత్వం వెంటనే శ్రద్ధ తీసుకుని దీని నిర్మాణానికి పూనుకోవాలని కోరారు.

శ్రీ వేటపాలెయ్య (కాంగ్రెస్) మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం దేశం సాధించిన అభివృద్ధిని సింహావలోకనంచేసి ఇది సంతృప్తికరంగా వున్నదని అన్నారు దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కారం కావడానికి మరికొంత కాలం పడుతుందని ప్రతిపక్షాలు గుర్తించాలని ఆయన అన్నారు.

కేరళ యూనివర్సిటీలో నెలకొల్పిన సముద్రగర్భ పరిశోధనకు సంబంధించిన బేబరేటరీ ఈ నెల 27 వతేదీన పని ప్రారంభింపగలదని ఎర్నాకులం వార్త.

పాకిస్తాన్ అసెంబ్లీలో హిందూ సభ్యుడు

పార్లమెంటరీ కార్యదర్శిగా నియామకం

కరాచీ, జూన్ 27— పాకిస్తాన్ అసెంబ్లీ ఏకైక హిందూ సభ్యుడైన థాకూర్ లక్ష్మణ్ సింగ్ పార్లమెంటరీ కార్యదర్శిగా గవర్నరుచే నియమింపబడ్డారు.

ఈయన పార్లమెంటరీ కార్యదర్శిగా నియమింప బడినట్టు న్యాయశాఖ మంత్రి శ్రీ ఖుర్షీద్ అహమద్ నిన్న అసెంబ్లీలో ప్రకటించారు.

శ్రీ సింగ్ థార్పా జిల్లానుంచి ఎన్నిక అయ్యారు.

ఉరుస్సు ప్రభుత్వం ఏర్పాటుచేసిన పారిశ్రామిక అభివృద్ధి సంస్థవారు ఒక సిమెంట్ ఫ్యాక్టరీని, ఒక రోలింగ్ మిల్లును స్థాపించడానికి ఇండియా ప్రభుత్వం అనుమతి నిచ్చినట్టు భువనేశ్వర్ వార్త.

మాజీ హైదరాబాద్ ప్రభుత్వం ఆస్తి, అప్పుల పంపకం

"ఆంధ్ర, మహారాష్ట్ర, మైసూర్‌ల మధ్య దాదాపు పూర్తి" అని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, జూన్ 27—

పూర్వపు హైదరాబాద్ రాష్ట్రం ఆస్తి అప్పులను ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మైసూర్‌ల మధ్య పంపకం చేయడం ఇంచుమించు పూర్తి అయిందని, కొన్ని అంశాలపై మాత్రం మహారాష్ట్ర, మైసూర్ ప్రభుత్వాలతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నామని నేడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టంలోని రెండవ సెక్షన్ ప్రకారం ఈ విషయాన్ని కేంద్రానికి తెలియచేయడం జరిగిందని ఆయన చెప్పారు.

ఇంకా పరిష్కారం కాకుండా వున్న సమస్యలను అంతర్రాష్ట్రీయ సమావేశంలో పరిష్కరించుకొనదగునని ఇండియా ప్రభుత్వం సలహా నిచ్చినట్టు ఆయన వెల్లడించారు.

ఈ సలహాను మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలు అంగీకరించినవని, కాగా అంతర్రాష్ట్రీయ సమావేశం చేదీని నిర్ణయించే విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నవని ముఖ్యమంత్రి చెప్పారు.

అపరిష్కృతంగా వున్న అంశాలేవో ఆయన వెల్లడించలేదు.

సమష్టి మద్రాసు రాష్ట్రం ఆస్తి అప్పుల పంచిణీ ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలమధ్య పూర్తి అయిందని మరొక ప్రశ్నకు జవాబుగా ఆయన చెప్పారు.

గడిచిన జూలైలో మద్రాసులో జరిగిన ఉభయ రాష్ట్ర ప్రభుత్వాల అధికారుల సమావేశంలో ఈ విషయం చర్చించ బడిందని ఆయన చెప్పారు.

ఆ సమావేశంలో కుదిరిన ఒప్పందాన్ని ఉభయ ప్రభుత్వాలు ధ్రువపరచనవని, దాని అమలు జరుగుతున్నదని ఆయన వివరించారు.

లోకంతీరు

"ఆ బట్టలు షాపువాడు రెండు మంచివి రండీ! ఎన్ని చీరలు కావలిస్తే అన్ని పట్టుకెళ్ళమన్నారు; డబ్బులు తొందరలేదన్నారు!"

చైనాలో భూకంపం

బీజింగ్, జూన్ 27—ఇక్కడికి సుమారు 2916 మైళ్ళ దూరంలో ఉన్న చైనాలోని యూనాన్ రాష్ట్రంలో కొట్టిగా భూమి కంపించినట్టు బీజింగ్ వాతావరణ పరిశోధనాలయంలోని యంత్ర పరిశ్రాలు రికార్డు చేశాయి.

విజయవాడ మునిసిపల్ కమిషనర్ నివాసానికై నిర్మించిన నూతన భవనానికి పురపాలక సంఘాల పరిపాలనా శాఖ డైరెక్టర్ శ్రీ ఎమ్. బి. షాబిర్ ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం

కోమన్‌టాంగ్‌పై దాడి జరిగితే....

దాన్ని ఎదుర్కొనవలసిన బాధ్యత అమెరికాకు

వార్సాలోని పెకింగ్ రాయబారికి వివరణ

వాషింగ్టన్, జూన్ 27—

కొమిన్‌టాంగ్ సైకిళ్ళ కమ్యూనిస్టు చైనా దాడి జరిపితే, దాన్ని ఎదుర్కొనవలసిన బాధ్యత తమకు కలదని అమెరికా పెకింగ్ ప్రభుత్వానికి తిరిగి తెలియజేసిందని నిన్నరాత్రి ఇక్కడ అధికారులు వెల్లడించారు.

వార్సాలోని అమెరికా రాయబారి జాన్ మూర్స్‌కాబట్, చైనారాయబారి వాంగ్‌పింగ్-నాన్‌ల మధ్య గత శనివారంనాడు జరిగిన సమావేశంలో చైనాకు పై విధంగా తెలియజేశారు.

ఈ సమావేశాన్ని చైనా రాయబారి ఏర్పాటు చేశారని ఇక్కడి అధికార వర్గాలు వివరించాయి.

క్విమోయ్, మట్సు దీవులకు అభిముఖంగా వున్న చైనా రాష్ట్రంలో కమ్యూనిస్టు చైనా సైనిక సమీకరణ జరపడంపై అమెరికా తీవ్రంగా ఆందోళన చెందుతున్నదని అమెరికా రాయబారికి చైనా రాయబారికి తెలియజేశారు.

అమెరికా, కొమిన్‌టాంగ్ చైనాల మధ్య ఒప్పందాన్ని గురించి అమెరికా రాయబారి హెచ్చరిక చేయలేదని కేవలం గుర్తు చేశాడని ఉద్యోగులు వివరించారు.

చైనా నడిగడ్డపై కొమిన్‌టాంగ్ చైనా దాడి చేయడానికి ప్రయత్నిస్తే, దానిని అమెరికా బలపరచదని అమెరికా రాయబారి కాబట్ స్పష్టపరచినట్టు అధికారులు తెలియజేశారు.

కాబట్ సూచనలను ప్రతిగా చైనా నడిగడ్డపై తాము దాడి జరుపుతామని, దానిని అమెరికా బలపరుస్తుందని కొమిన్‌టాంగ్ చైనా చేసిన ప్రకటనలను చైనా రాయబారి అమెరికారాయబారి దృష్టికి తీసుకొచ్చారు.

పూకింగ్ రాష్ట్రంలోకి చైనాసేనల పురోగమనాన్ని గురించి చైనా రాయబారి వ్యాఖ్యానించలేదని అధికారులు చెప్పారు.

ఆ సమావేశం తర్వాత చైనా రాయబారి వాంగ్‌పింగ్ అమెరికాపై ఆరోపణలు చేశారని, వాటిని పెకింగ్ రేడియో ప్రసారం చేసిందని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

బలప్రయోగానికి అమెరికా వ్యతిరేకతను తమ రాయబారి పునర్ధాటించాడని ఆ ప్రతినిధి అన్నారు.

చైనా పరిస్థితిపై అమెరికా, జపాన్‌లు పరస్పరం అభిప్రాయాలు మార్చుకొన్నవని విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు.

చైనా నడిగడ్డపై దాడి ప్రారంభించాలని కొమిన్‌టాంగ్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు తాను భావించడం లేదని ఆయన అన్నారు.

క్విమోయ్, మట్సు దీవులకు అభి ముఖంగా వున్న చైనా రాష్ట్రంలో జరుగుతున్న పారిశ్రామిక, సైనిక సమీకరణను అమెరికా గమనిస్తున్నదని ఆయన అన్నారు.

అయితే ఈ సమీకరణ ఆత్మ రక్షణకు ఉద్దేశించినదో, లేక దాడికి ఉద్దేశించినదో చెప్పడం కష్టమని ఆయన అన్నారు ప్రస్తుతం ఆ సైనిక సమీకరణ సరళి ఆత్మ రక్షణను ఉద్దేశించినదిగా వుందని కూడా ఆ ప్రతినిధి తెలియజేశారు.

వెయ్యి తులాల దొంగ బంగారం

బొంబాయి కస్టమ్స్ అధికారుల స్వాధీనం

బొంబాయి, జూన్ 27 — నిన్న ఇక్కడ "నిర్జనా" అనే బ్రిటిష్ నౌకనుంచి, అక్రమంగా రవాణా చేస్తున్న సుమారు లక్ష మేలైన రూపాయలు విలువచేసే వెయ్యి తులాల బంగారాన్ని కస్టమ్స్‌అధికారులు స్వాధీనం చేసుకొన్నారు.

బ్రిటన్‌కు స్వతంత్ర అణ్వస్త్ర దళం: మాక్మిలన్ సమర్థన

లండన్, జూన్ 27—

బ్రిటన్‌కు స్వతంత్రమైన అణ్వస్త్ర దళం వుండాలన్న విధానాన్ని ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ నిన్న గట్టిగా సమర్థించారు.

బ్రిటిష్ అణ్వస్త్ర దళం గురించి, అమెరికా రక్షణమంత్రి శ్రీ రాబర్ట్ మక్‌నమారా ఇటీవల చేసిన విమర్శల గురించి కామన్స్ సభలో అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ప్రస్తుతం బ్రిటన్‌కు స్వతంత్రమైన అణ్వస్త్ర దళం వున్నదని ప్రధాని మాక్మిలన్ చెప్పారు.

అవసరమైనప్పుడు అణ్వస్త్ర దళాన్ని వినియోగించే విషయమై నిర్ణయాన్ని తీసికొనడానికి బ్రిటిష్ రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వానికి అధికారం వున్నదనికూడా శ్రీ మాక్మిలన్ స్పష్టం చేశారు.

అయినప్పటికీ, బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం అణ్వస్త్ర దళాన్ని వినియోగించే పద్ధతిని ఆదరిస్తున్నట్టు ఆయన వివరించారు.

అమెరికా చేసిన సూచనల ప్రకారం తన సాంప్రదాయ సిద్ధమైన బలాలను హెచ్చించే ఉద్దేశం బ్రిటిష్ ప్రభుత్వానికి కలదా అని మాజీ కార్మిక రక్షణ మంత్రి శ్రీ షిన్‌లెవ్ ప్రశ్నించారు.

యూరోపియన్ రక్షణ వ్యవస్థ అంతిమ భావి స్వరూపం మారుతున్న పరిస్థితులపై ఆధార పడుతుందని, బ్రిటన్ పైఖరిని మిత్ర రాజ్యాలు పూర్తిగా అవగాహన చేసుకున్నవని శ్రీ మాక్మిలన్ బదులు చెప్పారు.

శ్రీ జాన్ రాంకిన్ (లేబర్) మాట్లాడుతూ బ్రిటిష్ బాంబర్ దళాన్ని అమెరికన్ అణ్వస్త్ర దళాలతో విలీనం చేసినట్టు రక్షణ మంత్రి శ్రీ వాల్ కిన్‌సన్ పదేపదే ప్రకటించిన దృష్ట్యా బ్రిటిష్ బాంబర్ దళాన్ని స్వతంత్రంగా ఉపయోగించడం సాధ్య పడుతుందా అని ప్రశ్నించారు.

తనకు స్వతంత్ర అణ్వస్త్ర దళాన్ని ఏర్పాటు చేసుకోవాలని బ్రిటన్ తీసుకొన్న నిర్ణయం తనకు కూడా అట్టి దళం అవసరమని ఫ్రాన్స్ భావించడానికి దోహదమవ్వలేదా అని ఆయన అడిగారు.

ఈ రెండవ ప్రశ్నకు ప్రధాని మాక్మిలన్ బదులు చేబుతూ, తాను అవిధంగా భావించడంలే దన్నారు.

ఫ్రాన్స్ కూడా ఇప్పుడు అణ్వస్త్ర దళం కలదాన్యంగా తాను భావిస్తున్నానని, ఆ పరిస్థితి ఇకముందు కూడా కొనసాగుతుందని విశ్వసిస్తున్నానని శ్రీ మాక్మిలన్ స్పష్టం చేశారు.

బ్రిటన్‌లో అమెరికా జలాల గురించి ప్రస్తావిస్తూ, ప్రత్యేకమైన ఒప్పందం ప్రకారం అవి పని చేస్తున్నవని, అవి వున్నందువల్ల బ్రిటన్ సర్వసత్తాక ప్రతిపత్తికిగాని, బ్రిటిష్ మంత్రుల అధిపత్యానికిగాని ఎట్టి భంగం కలగడం లేదని ప్రధాని మాక్మిలన్ చెప్పారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధం సమస్య

జనరల్ అసెంబ్లీకి ఇండియా ప్రతిపాదన

న్యూయార్క్, జూన్ 27- సెప్టెంబర్‌లో ప్రారంభం కానున్న జనరల్ అసెంబ్లీ 17 వ సమావేశంలో అణ్వస్త్ర పరీక్షల నిషేధం సమస్యను చర్చించాలని కోరుతూ ఇండియా నిన్న తన ప్రతిపాదనను అంద జేసింది.

ఇండియా ప్రధాన ప్రతినిధి శ్రీ సి. ఎస్. ఝా ఈ విషయాన్ని తెలియజేస్తూ, అణ్వస్త్ర పరీక్షల నిషేధం ప్రణాళికను వివరించే మెమొరాండంను గూడా సమర్పించ నున్నట్టు వెల్లడించారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధం సమస్యపై సమితిలో తీర్మానాలను ప్రతిపాదించడంలో ఇండియా ఆదినుంచి అగ్ర స్థానాన్ని వహిస్తున్నది.

థాయిలెండ్‌లో అమెరికా సేనలు

లావోస్ మంత్రి ప్రకటనపై జనరల్ నోసవాన్ వివరణ

వియంటియన్, జూన్ 27- థాయిలెండ్‌లో అమెరికా సేనల ఉనికిని వివరిస్తూ గత ఆదివారం నాడు ఇక్కడ విడుదల చేసిన ప్రకటన మిశ్రమ ప్రభుత్వం తరపున చేసినది కాదని ఉపప్రధాని జనరల్ పూమీనోసవాన్ నిన్న ఇక్కడ చెప్పారు.

దక్షిణ కొరియాలోని విదేశ సేనల ఉపసంహరణ

సమితికి రష్యా ప్రతిపాదన

న్యూయార్క్, జూన్ 27—దక్షిణ కొరియానుంచి విదేశసేన లన్నింటిని ఉపసంహరించుకోవాలని సోవియెట్ యూనియన్ నిన్న కోరింది.

సెప్టెంబర్‌లో ప్రారంభం కానున్న జనరల్ అసెంబ్లీ 17 వ సమావేశం చర్చనీయాంశాలలో ఈ సమస్యనుకూడా చేర్చాలని రష్యా ప్రతిపాదించింది.

సోవియెట్ ప్రతినిధి శ్రీ మోరజోవ్ తన ప్రతిపాదనను వివరిస్తూ సమర్పించిన ఒక మెమొరాండంలో కొరియన్ యుద్ధం జరిగి తొమ్మిదేళ్ళ గడచినప్పటికీ విదేశ సేనలు ముఖ్యంగా అమెరికా సేనలు ఇంకా కొరియాలో వున్నవని, కాని, చైనా తన సేనలను 1958 అక్టోబర్‌లోనే ఉపసంహరించుకొన్నదని తెలియజేశారు.

దక్షిణ కొరియానుంచి విదేశ సేనలను ఉపసంహరించుకొనని పక్షంలో ఆ ప్రాంతములో శాంతి స్థాపించడానికి అవకాశం వుండదని కొరియా ఏకీకరణ సాధ్యంకాదు సోవియెట్ ప్రతినిధి ప్రకటించారు.

విమాన ప్రమాదం: ముగ్గురి మరణం

రావల్పిండి వద్ద సంఘటన

రావల్పిండి, జూన్ 27 — నిన్న ఇక్కడి సమీపంలో పాకిస్తాన్ వైమానిక దళానికి చెందిన ఒక ఫైటర్ విమానం కూలిపోయి, అందులోవున్న ముగ్గురు వైమానికదళ సభ్యులు మరణించారు.

ఈ ఫైటర్ విమానం ప్రమాదంలో ఫ్లయింగ్ ఆఫీసర్ అర్షాహద్ అలీఖాన్, పైలట్ ఆఫీసర్ జహంగీర్ పెర్వియన్ ఫ్లయిట్ సార్జంట్ బేగ్ వున్నారని ఇక్కడ హెడ్ క్వార్టర్స్‌నుంచి విడుదలైన పత్రికా ప్రకటనలో తెలియజేయబడింది.

కలకత్తాలో విమానప్రమాదం

కలకత్తా, జూన్ 27 — పాట్నావెళ్ళవలసిన ఇండియన్ ఎయిర్‌లైన్సు సంస్థకు చెందిన డకోటా విమానం ఒకటి నేడు డమ్ డమ్ విమానాశ్రయంనుంచి ఎగురుతూవుండగా బురదలో కూరుకొని పోయింది.

ఈ విమానంలోని ప్రయాణీకులు వైమానికోద్యోగులు ఎవ్వరూ గాయపడలేదని ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ఈ విమానంలోని ప్రయాణీకులను మరొక విమానంలో పాట్నా తీసికొని పోతారని ఆ ప్రతినిధి చెప్పారు.

బొంబాయి జూన్ 27 — గోవా లెఫ్టినెంట్ గవర్నరు శ్రీ టి. శివశంకర్ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్‌ని ఆయన అధికార గృహంలో నిన్న కలసికొని మాట్లాడాడు.

వారిరువురు సుమారు 20 నిమిషాలసేపు గోవా, మహారాష్ట్రలమధ్య గల వివిధ సమస్యలపై చర్చ జరిపారు.

శ్రీ శివశంకర్ గోవానుంచి బొంబాయి నిన్నవచ్చారు. నేడు ఆయన డామన్ పర్యటించివచ్చి తిరిగి రేపు గోవా వెడతారు.

ఆంధ్రజ్యోతి

ద్వితీయ జన్మదినోత్సవ సంచిక

జులై 1 వ తేదీ "ఆంధ్రజ్యోతి" సంచిక "ద్వితీయ జన్మదినోత్సవ సంచిక"గా వెలువడనున్నది. "ఆదివారం అనుబంధం" లోని శీర్షిక లన్నింటిలోపాటు, నాడు కొన్ని ప్రత్యేక వ్యాసాలనుకూడా ప్రచురించనున్నాము.

పేజీలు 12 :: వెల: 13 నయాపైసలు

1962 జూన్ 28 గురువారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ ఏకాదశి
ఏకాదశి : వు॥ 9-38
భరణి : వు॥ 1-19
వర్జ్యం: రా॥ 12-53 నుంచి 2-26 వరకు
★ ★ ★
1962 జూన్ 29 శుక్రవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ ద్వాదశి
ద్వాదశి : ఉ॥ 8-12
కృత్తిక : వు॥ 12-27
వర్జ్యం: తె॥ 4-05నుంచి 5-39 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

దక్షిణ వియత్నాం

చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తే, లావోస్ వివాదంవలె, దక్షిణ వియత్నాం సమస్య సయితం పరిష్కారం కాకపోదు ఈ ప్రయత్నం వెంటనే ప్రారంభం కావాలి. లేకపోతే, వ్యవహారం మరింత ముదురు పాకాన పడవచ్చు.

వియత్నాంలోని అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం సరిగా ఇదే హెచ్చరిక చేస్తున్నది: 1954 నాటి జెనీవా ఒడంబడికను ఉత్తర, దక్షిణ వియత్నాం ప్రభుత్వాలు సమానంగా ఉల్లంఘిస్తున్నందునే పరిస్థితులు నానాటికి విషమిస్తున్నవని ఈ సంఘం మెజారిటీ రిపోర్టు పేర్కొన్నది. ఒడంబడిక షరతులలో పదహారవ దానికి, పదిహేడవ దానికి విరుద్ధంగా ఉత్తర వియత్నాం ప్రభుత్వం తన భూభాగాలను దక్షిణ వియత్నాంపై ముట్టడులకు వినియోగించుకొనవనిస్తుండగా, పంథొమ్మిదవ దానికు వ్యతిరేకంగా దక్షిణ వియత్నాం ప్రభుత్వం అమెరికానుంచి విశేషంగా సైనిక సహాయం పొందుతున్నది.

అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం సిద్ధపరచిన ఈ మెజారిటీ రిపోర్టుతో ఆ సంఘంలోని మూడవ సభ్యుడు—పోలెండ్ ప్రతినిధి — ఏకీభవించలేదనుకోండి. తప్పును పూర్తిగా దక్షిణ వియత్నాం, అమెరికా ప్రభుత్వాలపైనే వేయడానికి ఆయన ప్రయత్నించాడను కోండి. కాని, నిష్పాక్షిక దృష్టితో పరిస్థితులను పరిశీలిస్తే, ఉత్తర వియత్నాం ప్రభుత్వం కూడా జెనీవా ఒడంబడికను ఉల్లంఘిస్తున్నట్టు అంగీకరించక తప్పదు.

సైగాన్ నగరాన్ని "సైతాన్ నగరం" అనడమే ఎక్కువ సమంజసం కావచ్చు. జెమ్ ప్రభుత్వం ఎంత నిరంకుశమైనదో, అంత నికృష్టమైన దనడం కూడా నిజమే కావచ్చు. ఈ కారణాన దక్షిణ వియత్నాం ప్రజలు జెమ్ ప్రభుత్వాన్ని విద్వేషిస్తున్నారనడం సయితం నిజమే కావచ్చు. అయినా, ఇప్పటి ప్రభుత్వాన్ని కూలద్రోసి, మరొకదాన్ని సంస్థాపించుకొనే విషయాన్ని దక్షిణ వియత్నాం పౌరులకే పూర్తిగా విడిచిపెట్టాలే కాని, ఉత్తర వియత్నాం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో దీనిలో జోక్యం కలిగించుకొనడం తగదు. అయినా, జెనీవా ఒడంబడికకు విరుద్ధంగా ప్రస్తుతం అది ఈ పనినే పెద్ద యెత్తున చేస్తున్నది.

ఉత్తర వియత్నాం ప్రోత్సాహ ప్రోద్బలాలతో తన నిరంకుశ, నికృష్ట ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తున్నవారిని అణచివేయడానికి మరొక దారి కానరానందునే అమెరికా సైనిక సహాయంపై అంతకంతకు అధికంగా జెమ్ ఆధారపడుతున్నాడు. అమెరికా తోడ్పాటు లేకపోతే, ఈ సరికి అతనిని సైగాన్ రాజవీధులలోని ఏదో ఒక లాంతరు స్తంభంనుంచి బహుశా ఉరి తీసి వుండేవారే!

జెమ్ ప్రభుత్వంతో తాము సైనిక సహాయ సంధిని చేసుకొనలేదని, అందువల్ల జెనీవా ఒడంబడికను తాము ఉల్లంఘించలేదని అమెరికా వాదించవచ్చు కాని, అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం నివేదిక వివరిస్తున్నట్టు, సైనిక సహాయ సంధి జరగకపోయినా, దక్షిణ వియత్నాంకు విశేషంగా యుద్ధ విమానాలను, ఇతర యుద్ధ సాధనాలను పంపించడమే కాక, సలహా లివ్వడానికి, సహాయం చెయ్యడానికి అక్కడికి తన సైనికోద్యోగ బృందాన్ని కూడా అమెరికా పంపించింది. అందువల్ల జెనీవా ఒడంబడికకు అమెరికా విరుద్ధంగా సంచరించిన దనడంలో సందేహానికి ఆస్కారం ఎంత మాత్రం లేదు.

ఉభయ పక్షాలు అనుచితంగా వర్తిస్తున్నందున వియత్నాంలో విషమించిన పరిస్థితులు తిరిగి కొంతవరకైనా చక్కబాటు కావడం, ఉభయ పక్షాలు వివాద పరిష్కార కృషికి చిత్తశుద్ధితో ప్రయత్నించినప్పుడే. లావోస్ సమస్య అందరికీ సంతృప్తికరంగా పరిష్కారమైన తర్వాత, ఇది అపరిష్కృతంగా మిగల నక్కరలేదు.

నాగ ప్రాంతంలోని పరిపాలనా వ్యవస్థ

దేశంలోని ఇతర రాష్ట్రాల పద్ధతినే అనుసరిస్తుందని ప్రధానకార్యదర్శి వివరణ

షిల్లాంగ్, జూన్ 27—

నాగ ప్రాంతంలోని పరిపాలనా వ్యవస్థ దేశంలోని ఇతర రాష్ట్రాలలో అమలులో వున్న సువ్యవస్థితమైన పరిపాలనా పద్ధతులపైనే వుండగలదని నాగ ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శ్రీ జి ఎస్. పూరీ నిన్న ఇక్కడ అన్నారు.

నాగప్రాంతంలోని పోలీసు శాఖను పునర్వ్యవస్థీకరించే పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పారు.

నాగప్రభుత్వ కార్యాలయానికి ఒక ప్రధాన కార్యదర్శి, నలుగురు కార్యదర్శులు ఇద్దరు ఉపకార్యదర్శులు, ఇద్దరు సహాయ కార్యదర్శులు వుంటారని ఆయన చెప్పారు.

వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, అడవులు మున్నగు శాఖలకు ప్రత్యేకమైన కార్యాలయాలు నెలకొల్పుతారని కూడా ఆయన అన్నారు.

నాగప్రాంతం పోలీసుశాఖకు ఒకడిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆధిపతిగా వుంటారని శ్రీపూరీ వెల్లడించారు. నాగప్రాంతం పోలీసు శాఖ చాలా చిన్నదిగా వుంటుంది గనుక దానికి ఇన్‌స్పెక్టర్ జనరల్‌ను వేయవలసిన అవసరంలేదని ఆయన వివరించాడు.

నాగప్రాంతంలో పద్దెనిమిది పోలీసుస్టేషన్లను నెలకొల్పాలని నిర్ణయించబడిందని. వీటిలో ఎనిమిది స్టేషన్లను ఈ ఏడాదే ఏర్పాటుచేస్తారని ఆయన వెల్లడించారు.

నాగప్రాంతంలోని మూడు జిల్లాలకు ప్రస్తుతం ఒకేఒక పోలీసు సూపరింటెండెంట్ వున్నాడని ఆయన చెప్పారు.

నాగవిద్రోహిహత్య

కోహిమాకు 15 మైళ్ళ దూరంలోవున్న ఒకగ్రామంలో అక్కడి గార్డులకు, నాగ విద్రోహులకు జరిగిన సంఘర్షణలో ఒక నాగ విద్రోహి మరణించాడు. మరొకడు అరెస్టు అయినాడు.

గడచిన మూడు రోజులలో రక్షణదళాలు వివిధ ప్రాంతాలలో పద్నాలుగుమంది నాగ విద్రోహులను అరెస్టు చేశాడు.

వీరిలో ఒకడు తాను డిప్యూటీ కమిషనరు నని చెప్పుకుంటుండగా, మరొకడు తాను గవర్నర్‌నని అంటున్నాడు.

ఉపాధ్యాయుల సంక్షేమనిధి

విరివిగా వితరణ చేయాలని కేంద్ర విద్యామంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 27 — అత్యవసర పరిస్థితులలో ఉపాధ్యాయులకు సహాయం చేసే నిమిత్తం తల పెట్టబడిన సంక్షేమనిధికి విరివిగా విరాళాలివ్వవలసిందిగా కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీ మాలి నేడు దేశంలోని వివిధ వర్గాల ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

మంత్రి సందేశం నిన్నరాత్రి ఆలిండియా రేడియోలో ప్రసారం చేయబడింది.

ఉపాధ్యాయులకు జాతి ఋణపడిందని ఆయన ఈ సందేశంలో పేర్కొన్నారు.

ఉపాధ్యాయుల ప్రతిపత్తిని పెంచి, వారి ఆర్థిక పరిస్థితి అభివృద్ధిచేయాలని ప్రభుత్వం కృషిచేస్తున్నదని మంత్రి వివరిస్తూ, ఉపాధ్యాయుల స్థితి గతులను మెరుగు పరచడానికి ఇప్పటికే అమలులో వున్న విధులకు ఇది ప్రత్యామ్నాయం కాదని స్పష్టం చేశారు.

వృద్ధులుగాను, వ్యాధి గ్రస్తులుగాను, అశక్తులుగాను వున్న ఉపాధ్యాయులకు అవసరమైన ఆర్థిక సహాయంచేయడమే సంక్షేమనిధి నేకరణకు ఏర్పడిన సంస్థ లక్ష్యమని ఆయన వివరించారు.

ఈ నిధికి ఇండియా ప్రభుత్వం అయిదు లక్షల రూపాయల విరాళ మిచ్చింది. ప్రతి రాష్ట్ర ప్రభుత్వం 25 వేల రూపాయల చొప్పున కేటాయిస్తున్నది.

ఉపాధ్యాయుల దినోత్సవం

త్వరలో జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం జరపవన్నామని ఆయన వెల్లడిస్తూ "గురుపూజ" జరపడం మనకు సంప్రదాయమే నని. ఆ రోజున వారికి మన కృతజ్ఞతను వ్యక్తం చేస్తామని ఆయన చెప్పారు.

పశ్చిమ ఇరియన్‌కు ఇండొనీసియా గెరిల్లాలు

శాంతియుత పరిష్కారం సాధ్యం కానందున వెళ్లుతున్నట్టు సుబాంద్రియో ప్రకటన

జకర్తా, జూన్ 27—

పశ్చిమ ఇరియన్ సమస్య శాంతియుత పరిష్కారానికి అవకాశం లేనంతకాలం తాము ఆ ప్రాంతానికి గెరిల్లాలను పంపుతామని ఇండొనీసియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

పశ్చిమ ఇరియన్‌లో ఇండొనీసియా గాలిగుమ్మటం దళాలు దిగడంపై సమితి కార్యదర్శి ఉథాంట్‌కు దక్చి ప్రభుత్వం అందజేసిన ఆక్షేపణకు సరియైన సమాధానాన్ని పంపవలసిందిగా తాను సమితిలో నితమ ప్రతినిధికి ఆదేశించానని ఆయన తెలియజేశారు.

ప్రెసిడెంట్ సుకర్నోను కలుసుకొనడానికి బాలి వెడతానికి ముందు ఆయన పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు. ప్రెసిడెంట్ సుకర్నో ప్రస్తుతం బాలిలో విశ్రాంతి తీసుకొంటున్నారు.

దక్చి ఆక్షేపణను ఇండొనీసియా జవాబుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించలేదు.

పశ్చిమ ఇరియన్ ప్రజలపట్ల, అక్కడ పోరాడుతున్న తమ సేనలపట్ల ఇండొనీసియాకు బాధ్యత వుందని ఆయన అన్నారు.

పశ్చిమ ఇరియన్ ప్రాంతంలోకి దక్చి సైనిక సమీకరణ జరుగుతుండగా ఇండొనీసియా ఉపేక్షించ జాలదని డాక్టర్ సుబాంద్రియో స్పష్టపరిచారు.

ఉథాంట్‌కు నెదర్లాండ్స్ లేఖ

పశ్చిమ న్యూగినీలోకి ఇండొనీసియా గాలిగుమ్మటం దళాలు దిగుతున్నవని ఈ విషయాన్ని భద్రతా సంఘానికి తెలియజేయవలసిందని కోరుతూ నెదర్లాండ్స్, సమితి కార్యదర్శి ఉథాంట్‌కు ఒక లేఖ పంపినది.

ఈ వారాంతంలో ఇండొనీసియా గాలిగుమ్మటం దళాలు మొరాక్కోలో దిగడంపల్ల ఇండొనీసియా సార్వభౌమ హక్కులను కోరుతున్నట్టు తెలుస్తున్నదని నెదర్లాండ్స్ తన లేఖలో ఆరోపించింది.

మూడు విమానాలనుంచి పందొమ్మిది సాయుధ సైనికులను గాలిగుమ్మటాల ద్వారా పశ్చిమ ఇరియన్‌లో దించారని ఆ లేఖలో తెలియజేశారు.

ఆ విమానాలనుంచి సైనిక పరికరాలను కూడా దించినట్టు తమకు తెలియవచ్చిందని దక్యరాజ్య సమితిలో బెల్జియం శాశ్వత ప్రతినిధి మర్మన్ ఆలేఖలో తెలియజేశారు.

బంకర్ ప్రతిపాదనల ప్రాతిపదికగా ఇండొనీసియాలో సంభాషణలు జరపడానికి తాము సిద్ధంగా వున్నప్పుడు ఇండొనీసియా ఈ దురాక్రమణ చర్యలు జరుపు తున్నదని ఆ లేఖలో ఆరోపించారు.

అమెరికా అణ్వస్త్ర పరీక్షలు

నిరసనగా శాంతిసమితి సభ్యుల నిరాహారదీక్ష

బొంబాయి, జూన్—27 అమెరికా జరుపుతున్న అణ్వస్త్ర పరీక్షలకు, నిరసనగా మహారాష్ట్ర శాంతిసమితికి చెందిన నలుగురు సభ్యులు ఇక్కడి అమెరికా కాన్సులేట్ కార్యాలయంముందు నేడుదినం నిరాహార దీక్ష ప్రారంభించారు.

వీరు తమ దీక్షను పన్నెండు గంటల కాలం కొనసాగించగలరని తెలియవచ్చింది.

ఈ సభ్యులు శ్రీయుతులు, ఎస్. ఎస్ మీరాచందర్ (బొంబాయి మాజీ మేయరు), ఆర్బిటిషద్ జె. ఎస్. విలియమ్స్, బాలరాజ్ సహానీ, డాక్టర్ దుల్కరాజ్ ఆనంద్ ప్రభృతులు.

రాష్ట్ర శాంతిసమితి ప్రతినిధివర్గం కాన్సులేట్ కార్యాలయంలోని రాజకీయ వ్యవహారాల విభాగం అధికారి కెవిన్ జాన్ పదిహేనుమందితో మాట్లాడి, అమెరికా జరుపుతున్న అణ్వస్త్ర పరీక్షలను తక్షణం నిలిపివేయాలని కోరుతూ ఒక మెమొరాండం సమర్పించారు.

ఈ పరీక్షలవల్ల మానవాళి మనుగడ, నాగరికతలకు తీవ్రప్రమాదం వాటిల్లగలదని అందులో వివరించారు.

కామన్వెల్త్‌తో ఇండియా సంబంధాలు

తెగతెంపులు చేసుకొనాలని సోషలిస్టు నాయకుని సూచన

అలహాబాద్, జూన్ 27— లోకసభలో సోషలిస్టు పక్షం నాయకుడు శ్రీ రామ్ సేవక్ యాదవ్ నిన్న ఇక్కడ వార్తా విలేకరులతో మాట్లాడుతూ ఇండియా తన కామన్వెల్త్ సంబంధాలను తక్షణం త్రెంచుకొనాలని చెప్పారు.

కాశ్మీర్ సమస్యపై భద్రతాసంఘంలో ఐర్లాండ్ ప్రతిపాదించిన తీర్మానాన్ని అమెరికా బ్రిటన్‌లు సమర్థించినందుకు ఆయన తీవ్రంగా విమర్శించారు

ఆ తీర్మానాన్ని బలపరచడమే గాక, దానిని రచించినవారూ ఆ దేశాలేనని శ్రీ యాదవ్ అన్నారు.

ఇండియాలోని సోషలిస్టు శక్తులు బలపడడానికి గల అవకాశాలను గురించి విలేకరులు ప్రశ్నించగా ఆయన సమాధానమిస్తూ, సోషలిస్టుపార్టీకి సంబంధించి నంతవరకు తాము ఎల్లప్పుడు సిద్ధమేనని అయితే మా సిద్ధాంతాలను మాత్రం విడువబోమని స్పష్టపరచారు.

వాతావరణం

మద్రాసు, జూన్ 27—రాగల 24 గంటలలో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాలలోను ఒక మోస్తరు వర్షంకాని, ఉరుములతో కూడిన జల్లులు కాని పడవచ్చు.

స్వతంత్ర దేశాలుగా రువాండా, ఉరుండీలు

బెల్జియన్ మాండేటరీ పరిపాలన నుంచి జులై 1 వ తేదీని విముక్తికి నిర్ణయం

సమితి ధర్మకర్తృత్వ సంఘం తీర్మానం

న్యూయార్క్, జూన్ 27—

వచ్చే ఆదివారంనాడు, అంటే జులై 1 వ తేదీన రువాండా, బురుండీ ప్రాంతాలను రెండు స్వతంత్ర ఆఫ్రికన్ రాజ్యాలుగా ప్రకటించాలని ఐక్యరాజ్యసమితి ధర్మకర్తృత్వ సంఘం నిన్న నిర్ణయించింది.

[illegible] రువాండా - ఉరుండీగా వున్న [illegible] ప్రాంతాలలో పదహారేళ్ళుగా [illegible] సమితి ధర్మకర్తృత్వ పాలన [illegible] తొలగించాలని కోరుతూ 25 ఆఫ్రో-ఆసియన్ రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీ ఆమోదానికి వంపడానికి ధర్మకర్తృత్వ సంఘం నిర్ణయించింది.

ఈ తీర్మానానికి అనుకూలంగా 92 వోట్లు రాగా వ్యతిరేకంగా ఒక్కవోటుకూడా రాలేదు, పదకొండు రాజ్యాలు వోటింగ్‌లో పాల్గొనలేదు.

రువాండా, బురుండీ ప్రాంతాలు రెండింటి నుంచి వాటిలో మిగిలివున్న 900 మంది సైనికులను ఉపసంహరించుకోవాలని ఈ తీర్మానం బెల్జియంను కోరుతున్నది. ఆగస్టు ఒకటవ తేదీలోగా ఆ ప్రాంతాలు రెండింటి నుంచి తన సైన్యాలను పూర్తిగా ఖాళీచేయాలని కూడ ఈ తీర్మానం బెల్జియంను ఆదేశిస్తున్నది.

ఆలోపల ఈ రెండు కొత్త దేశాలలోను బెల్జియంసేనలు నిర్వహించవలసిన కర్తవ్యం ఏమీలేదనికూడా ఈ తీర్మానం సూచిస్తున్నది.

బెల్జియన్ సేనల ఉపసంహరణకు జులై ఒకటవ తేదీని గడువుగా నిర్ణయించేట్టు చేయడానికి సోవియెట్ యూనియన్ చేసిన ప్రయత్నాలు విఫలమైనవి. ఈ మేరకు సోవియెట్ యూనియన్ ప్రతిపాదించిన సవరణకు అనుకూలంగా 24 వోట్లు ప్రతికూలంగా 46 వోట్లు వచ్చాయి. 33 దేశాలు వోటింగ్‌లో పాల్గొనలేదు.

ఈ తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీ నిన్న రాత్రి ఆమోదించగలదని భావించారు. కాని, నిన్న వ్యవధిలేని కారణంగా సమావేశాన్ని నేటికి వాయిదా వేశారు.

ఈ సమస్యపై సుదీర్ఘమయిన చర్చ జరిగినప్పుడు సభాధ్యక్షపదవిలోనున్న శ్రీ అంద్రే ముహిర్వా, రువాండా అసెంబ్లీ లభ్యక్షుడు శ్రీ ఎం. ఏ సిగారా, ఆ రెండు ప్రాంతాలకు చెందిన ఇతర రాజకీయ నాయకులు తమ ప్రాంతాలకు తిరిగి వెడుతున్నారు.

ఈ తీర్మానాన్ని ఆమోదించినట్టు ప్రకటించగానే ప్రతినిధులు సుదీర్ఘ హర్షధ్వానాలు చేశారు.

రువాండా, బురుండీ ప్రాంతాలకు రెండు మిలియన్‌ల డాలర్ల మేరకు సహాయం చేయడానికికూడా ఈ తీర్మానం అవకాశం కల్పిస్తున్నది.

బెల్జియన్ సేనల ఉపసంహరణ పర్యవేక్షణ జరపడానికి ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ప్రతినిధిని, సిబ్బందిని నియమించడానికి కూడా అధికారం కల్పిస్తున్నది.

ఈ రెండు కొత్త దేశాల ప్రభుత్వాలకు పరిపాలన వ్యవహారాలలో తోడ్పడడానికి కూడా అవకాశం కలుగుతున్నది.

బ్రహ్మపుత్ర వరదలలో ఒక యువకుని మృతి

వరద బాధితుల సహాయార్థం 50 వేల రూపాయల మంజూరు

గౌహతి, జూన్ 27—దిబ్రూఘర్ సబ్ డివిజన్‌లోని బర్సాఖార్ గ్రామం సమీపంలో బ్రహ్మపుత్ర నదీ ప్రవాహంలో నిన్న ఒక యువకుడు కొట్టుకొనిపోయాడు.

ఉత్తర అస్సాంలో గత రెండు రోజులనుంచి భారీ వర్షాలు కురియడంవల్ల బ్రహ్మపుత్ర నదికి వరదలు వచ్చినవి.

ఈ వరదలవల్ల దిబ్రూఘర్ సబ్ డివిజన్‌లో 40 చదరపు మైళ్ళ ప్రాంతం జలమయమైనది. బ్రహ్మపుత్ర నది ఉత్తరం వైపున 25 గ్రామాలు మునిగిపోయినవి

లక్ష్మీపూర్ డిప్యూటీ కమిషనర్ ఆ పరిస్థితిని గురించి స్వయంగా పరిశీలించడానికి వరద ప్రాంతానికి వెళ్ళారు.

లక్ష్మీపూర్ ప్రాంతంలో ఇప్పటికి అయిదు వేల మంది ప్రజలకు తీవ్రనష్టం వాటిల్లినదని లక్ష్మీపూర్ అడిషనల్ మేజిస్ట్రేట్ తెలియజేశారు.

లక్ష్మీపూర్ జిల్లాలో వరద బాధితులను దబ్రూఘర్‌లోని పాఠశాలలకు, ప్రభుత్వ భవనాలకు తరలించారు. మోహన్‌ఘాట్‌లో 65 కుటుంబాల వారికి నాగ ఫేలియా ప్రాంతంలో 32 కుటుంబాల వారికి ఈ వరదల వల్లనష్టం వాటిల్లినది.

వరద బాధితుల సహాయార్థం అస్సాం ప్రభుత్వం 50 వేల రూపాయలు మంజూరు చేసింది.

దారంగ్ జిల్లాలో వరదకు గురైనవి ఏవిధ ప్రాంతాలనుంచి కూడా వార్తలు వస్తున్నవి.

సోరెంగ, పద్రాంగ్ నదులు పొంగడంవల్ల గౌహతిలో మోడా గ్రామానికి తీవ్రనష్టం సంభవించింది. గోపాలపూర్, సాకేల, టింగిఖాత్రా గ్రామాలలో సహా 13 గ్రామాలు నష్టానికి గురియైనవి.

ట్రంక్‌రోడ్డు మునిగిపోవడంవల్ల మోడాకు బస్సు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గౌహతిలో ప్రాంతంలో పాఠశాలలను మూసివేశారు.

గౌహతిలో ప్రాంతంలో వరదలవల్ల 20 వేల మంది ప్రజలకు తీవ్రనష్టం వాటిల్లినది. పల్లపు ప్రాంతాలలో పంటకు పూర్తి నష్టం వాటిల్లినది.

గత 24వ తేదీనాటి రాత్రి చెనుగాలివీచిన పలితంగా అలెప్పి సమీపంలోని షేకోతల్లామ్ వద్ద ఇల్లు కూలి ఒక స్త్రీ చనిపోయినట్టు తెలుస్తున్నది.

కడప జిల్లాలో ఖనిజ సంపత్తి

రాష్ట్ర సర్వేశాఖ సమగ్ర పరిశీలన చేసినట్టు అసెంబ్లీలో మంత్రి లక్ష్మీనరసయ్య వెల్లడి

హైదరాబాద్, జూన్ 27—

కడపజిల్లా పులివెందుల తాలూకాలోని అస్ బెస్టాస్, బారిటెస్ ఖనిజాల విస్తృతిని గురించిసమగ్రమైన సర్వే జరిపినారని లఘు పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో గినపని, నలుగురు మరణించారని ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఒక ప్రశ్నకు జవాబుగా రాష్ట్రంలోని శాఖపటాలను సమాధాన మిచ్చారు.

రెండు మూడాల మధ్య జరిగిన కొట్లాటల సందర్భంలో అయిదుసార్లు, ఒక గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంలో జరిగిన కొట్లాటను అణచడానికి ఒకసారి పోలీసులు కాల్పులు జరిపినట్టు శ్రీ సంజీవరెడ్డి వివరించారు

ఆంధ్రప్రదేశ్‌లోని 12 కీయ అనువత్రులలో 8,300 మంది స్త్రీలతో సహా మొత్తం 23,500 మంది రోగులు చికిత్స పొందుతున్నారని ఆరోగ్యమంత్రి శ్రీ వై. బుర్రా మోహన్ ప్రసాద్ ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

ఈ అనువత్రులలో ఈ ఏడాదికి నిర్ణీత సంఖ్యను పెంచవలసిన అవసరం లేదని ఆయన అన్నారు.

రాష్ట్రంలోని అన్ని తాలూకా కేంద్రాలలో కీయ అనువత్రులను స్థాపించడానికి ప్రభుత్వం డబ్బు మంజూరు చేసిందని కూడా మంత్రి వివరించారు.

"ఆలపాటి వెంకట్రామయ్య భవనం"

విజయవాడ మునిసిపల్ కమిషనర్ నివాస భవనానికి ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 27 —విజయవాడ మునిసిపల్ కమిషనర్ నివాసానికై నిర్మించిన నూతన భవనానికి పురపాలక సంఘాల పరిపాలనా శాఖ డైరెక్టర్ శ్రీ ఎమ్. బి. షాబిర్ నేటి వుదయం ప్రారంభోత్సవం చేశారు.

బందరు రోడ్డు ప్రక్కన రేడియో స్టేషన్ సమీపంలో వున్న ఈ భవనం నిర్మాణ వ్యయం 68వేలు.

పురపాలక సంఘాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య పేరిట దీనికి "ఆలపాటి వెంకట్రామయ్య భవనం"అని నామకరణం చేశారు.

ఈ సందర్భంలో శ్రీ షాబిర్ ప్రసంగిస్తూ, ప్రముఖ పట్టణమైన విజయవాడలో ఇళ్ల కొరత అధికంగా వున్నదని. ఇలాంటి చోట్ల అధికారులకు మంచి భవనాలు వున్నట్టయితే, వారు ప్రజాతంగా పని చేయడానికి వీలవుతుందని అన్నారు.

మొన్నటి వరకు స్పెషల్ ఆఫీసర్‌గా వున్న శ్రీ అజిత్‌సింగ్ స్వయంగా పూనుకుని ఈ భవనాన్ని తక్కువ ఖర్చులో త్వరగా పూర్తిచేసినందుకు ఆయన అభినందించారు.

శ్రీ అజిత్‌సింగ్ విజయవాడ పట్టణాభివృద్ధికి ఎంతో కృషి చేశారని, అలాగే కొత్త స్పెషల్ ఆఫీసర్ శ్రీ జఖీర్ అహమ్మద్ కూడా కృషి చేయగలరని ఆశిస్తున్నానని శ్రీ షాబిర్ అన్నారు.

స్పెషల్ ఆఫీసర్ శ్రీ జఖీర్ అహమ్మద్ స్వాగతం చెప్పారు.

అడిషనల్ మునిసిపల్ కమిషనర్ శ్రీ సయ్యద్ మహమ్మద్ నివేదిక సమర్పిస్తూ, 1956 లోనే మునిసిపల్ కమిషనరుకు నివాస భవనం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఆమోదంపొందిందని, శ్రీ అజిత్ సింగ్ స్పెషల్ ఆఫీసరుగా వచ్చిన తరువాత ఈ స్థలాన్ని సేకరించి, భవన నిర్మాణాన్ని సాగించారనిచెప్పారు. 4067 చదరపు గజాల వైశాల్యం గల ఈ స్థలాన్ని మునిసిపాలిటీకి ఇచ్చినందుకు ఆయన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

స్వర్గీయ మేకా కోటిరెడ్డికి అసెంబ్లీ శ్రద్ధాంజలి

హైదరాబాద్, జూన్ 27 — ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ సభ్యుడు శ్రీ మేకా కోటిరెడ్డి గత నెలలో మరణించినందుకు సంతాపాన్ని ప్రకటిస్తూ నేడు శాసనసభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ముఖ్యమంత్రి ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తు సభ్యులంతా రెండు నిముషాలు మౌనం పాటించారు. ముఖ్యమంత్రి, స్పీకర్, సభ్యులు స్వర్గీయ కోటి రెడ్డికి తమ జోహార్లర్పించారు.

ఇటీవల భద్రావతిలో సమావేశం జరిపిన విద్యుచ్ఛక్తి ఉపసంఘం కాచేరినదిపై హైగ్రౌండ్ వద్ద హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు నిర్మించడానికి అవసరమయ్యే సాంకేతిక నిర్మాణ అవకాశాలు ఉన్నాయని ఉప్పొంగొన్నట్టు ఈనెల 27 వ తేదీన మద్రాసు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు విదేశీయులతో చెప్పారు.

జనవాక్యం

విజయవాడ పట్టణం ఓటర్ల అసోషియేషన్

విజయవాడ పట్టణం జనసంఖ్య సుమారు మూడు లక్షలు. ఆంధ్రప్రదేశ్‌లో అన్ని రాజకీయ పార్టీలకు, సాంఘిక సేవకులకు, కళాకారులకు, వ్యాపారస్తులకు, వివిధ సంస్థలకు ఈ పట్టణం ముఖ్య కేంద్రంగా వున్నదనుటలో అతిశయోక్తిలేదు

కాని పట్టణం శానిటేషన్ విషయంలోను, నీటి వసతి రోడ్ల విషయాలలోను, చాలా వెనుకబడి యున్నది. ఇందుకు ముఖ్య కారణం, మునిసిపల్ పరిపాలన పార్టీ కక్షలకు గ్రూపు రాజకీయాలకు లోనయి, ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించే విధంగా అధికారులు గాని, ప్రజా ప్రతినిధులయిన కౌన్సిలర్లుగాని పట్టణాభివృద్ధికి దోహదం చేయలేక పోవుటమే. పట్టణ ప్రజలు, ఓటర్ల జాబితాసవరణే ఇందుకు కారణం కావచ్చు. మనచే ఎన్నుకొనబడిన ప్రజాప్రతినిధులు - అసెంబ్లీ సభ్యులుగాని, పార్లమెంటు సభ్యులుగాని. మునిసిపల్‌కౌన్సిలర్లుగాని-ఎన్నికల తరుణంలో చేసిన వాగ్దానాలు పట్టణ ప్రజల అవసరాలు గుర్తించి, ప్రభుత్వ యంత్రాంగంద్వారా నెరవేర్చుటకు పూనుకోవాలంటే, మనమందరం సంఘటిత రూపంలో మేల్కొని, ప్రజాభిప్రాయాలను ప్రతిబింబించే కార్యక్రమాలు రూపొందించి మన ప్రతినిధులపైన, ప్రభుత్వంపైన వత్తిడి తీసుకొనేలావడంద్వారా ప్రజల సమష్టి, అభివృద్ధికరమైన పనులను చేయించుకోగల్గుతాము.

అందువల్ల త్వరలో రానున్న మునిసిపల్ ఎన్నికలు దృష్టిలో వుంచుకొని, ప్రజల సమష్టి అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరుపుటకు సంసిద్ధతను చూపగల వారిని, నిజాయతీగల ప్రజాప్రతినిధులను ఎన్నుకోవలసి వుంటుంది.

ఇందుకు ముందుగా విజయవాడ ప్రజలు వార్డులవారీగా మేల్కొని, రాజకీయ, కుల, మత కక్షలు విభేదాలు, లేకుండా సువిశాల దృక్పథంతో కేవలం పట్టణ ప్రజల సమష్టి అభివృద్ధిమే ఆశయాలుగాగల వార్డు కమిటీలుగా మేల్కొనవలసి యున్నది. వార్డు కమిటీలు అన్నియు కలసి సెంట్రల్ కమిటిగా మేల్కొని, మొత్తం పట్టణ ప్రజల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని పనిచేస్తుంది. సాధ్యమైనంత త్వరలో వార్డులవారీగా వార్డుకమిటీలు ఎన్నుకొని, ఆయా వార్డులయొక్క అవసరాలు సేకరించవలసినదిగా కోరుచున్నాము.

కె. కుటుంబరావు,
అగ్రనైజరు,
విజయవాడ పట్టణ ఓటర్ల అసోషియేషన్,
గాంధీనగరం, విజయవాడ-3.

* * *

సత్తెనపల్లి తాలూకాలో ప్రజల ఇబ్బందులు

మా గ్రామంలో అగ్గిమాపకదళం, లేకపోవడంవల్ల ప్రజలకు అనేక కష్టనష్టాలు కలుగుతున్నవి. సుమారు 200 గ్రామాలు కలిగివున్న ఈ తాలూకాలో పొగాకు వ్యాపారులు, కంపెనీలు, పశువుల మేత గోడవుములు, ఫ్యాక్టరీలు, కలపఆడితీలు - ఇంకా అనేక రకాల వ్యాపారాలు వున్నాయి. ఇటువంటి తాలూకాకు కేంద్రమైన సత్తెనపల్లిలో అగ్నిమాపకదళం లేకపోవడం శోచనీయమైన విషయం. ఏ గ్రామంలోనైనా అగ్నిప్రమాదం సంభవిస్తే ఇక్కడకు 21 మైళ్ళ దూరంలో వున్న గుంటూరుకు తెలియజేయవలెను. పల్లె గ్రామాలనుంచి సత్తెనపల

ఆంధ్రజ్యోతి సాహితీరంగం

ప్రచురణ: ప్రతి గురువారం

హారియట్ బీచర్ స్టో

–ఒక నవలతో అమరకీర్తిని ఆర్జించిన రచయిత్రి

మంచికి గాని, చెడుపుగాని, మానవ చరిత్ర అంతటా పుస్తకాలప్రభావం గొప్పగా ఉంటూ వస్తున్నది. కొన్ని గ్రంథాలు ఆ యా దేశాల సాంస్కృతిక, ఆర్థిక వ్యవస్థలమీద, నాగరికతమీద ఎనలేని ఎలుకుబడిని చూపి, ఆ దేశాల చరిత్రగతినే మార్చివేసిన సందర్భాలు ఉన్నవి.

అట్టివంటివాటిలో హారియట్ బీచర్ స్టో వ్రాసిన 'అంకుల్ టామ్స్ కాబిన్' ఒకటి. ఇది ఇప్పుడు చరిత్రలో భాగమైంది.

ఈ గ్రంథం విప్లవ భావాలమయం. బానిస వ్యాపార దురాచారం తీవ్రంగా సాగుతున్న నాటి సాంఘిక వాతావరణంలో జరిగిన రచన. ఈ గ్రంథ రచయిత్రి ఆనాడు ఈ దురాచార నిర్మూలన కృషికి తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి. ఈ సంఘ దౌష్ట్యం మీద దాడికి పూనుకొన్నది.

బానిసలకు దాస్యవిముక్తి కలిగిస్తూ ఉత్తరువు చేసిన వ్యక్తి ప్రెసిడెంట్ అబ్రహం లింకన్. ఆయనప్పటికి ఈ దురాచారాన్ని నిర్మూలన చేయడం ఏ ఒక్క వ్యక్తివల్లనో జరిగింది కాదు. ఈ ఉద్యమంమీద అన్నిటి కంటె 'అంకుల్ టామ్స్ కాబిన్' ప్రభావం గొప్పది అని అంతా గుర్తించారు. ఈ గ్రంథం ప్రపంచాన్ని ఒక్క ఊపు ఊపివేసింది. అమెరికా ప్రజల విధిని తీర్చి దిద్దింది.

1851 లో 'ఈరా' అనే ఒక బానిస వ్యతిరేక పత్రికలో 'అంకుల్ టామ్స్ కాబిన్' పుస్తకం సీరియల్‌గా ప్రచురింపబడింది. ఆ మరుసటి సంవత్సరమే పుస్తకరూపంలో వెలువడి అమెరికా మొత్తంలో ముఖ్యంగా ఐరోపాలో గొప్ప పేరు తెచ్చుకొన్నది.

ఫ్రాన్సు, జర్మనీలలో ఎవర్ని చూసినా ఈ పుస్తకాన్ని గురించే మాట్లాడేవారు. ఈ పుస్తకం చదివినమీదట బానిసల పరిస్థితికి జాలిపడి స్వయంగా తమ తమ బానిసలకు స్వేచ్ఛనిచ్చినవారు చాలమందే ఉన్నారు. ఈ గ్రంథం వ్రాసినందుకు హారియట్ బీచర్ స్టోకి కీర్తిలక్ష్మి తెలిపే ప్రకటన మీద 5,00,000 మందికి పైగా బ్రిటిషు మహిళలు సంతకాలు చేశారు.

బానిసలుగా నున్న నీగ్రో ప్రజల దుర్భర దైన్య జీవిత విషాద గాథలను ఆమె వర్ణించిన తీరు హృదయాలను కదలించి వేసింది. ఫలితంగా అమెరికాలో ఉత్తరాదిని వ్యాపించిన వ్యతిరేక ఆందోళన తగ్గా చెలరేగింది. దక్షిణాదిన బానిసల యజమానులు మాత్రం ఇది శుద్ధ అన్యాయం అంటూ నిరసించారు.

ఒక సాధారణ వనిత వ్రాసిన ఈ గ్రంథం దేశంలో ఇంత పెద్దవిప్లవం తెచ్చింది. హారియట్ బీచర్ స్టో 1811 వ సంవత్సరం జూన్ 14 న కనెక్టికట్ రాష్ట్రంలో లిచ్‌ఫీల్డ్ లో జన్మించింది. తండ్రి రెవరెండ్ లిమన్ బీచర్ పేరుగాంచిన మతగురువు. ఆ నేటి ధర్మ కార్యాలు చేశాడు. చేయించాడు. హారియట్ తన 16 వ ఏట హార్టఫర్డ్ (కనెక్టికట్ రాష్ట్రం) యూనివర్సిటీకి వెళ్ళి అక్కడ చదివింది. తరువాత తన సోదరి యువతుల కోసం స్థాపించిన స్కూల్లో టీచర్ అయింది. ఆ తరువాత, తండ్రి సిన్సినాటి (ఓహైయో) లో ఒక ప్రయివేటు మత పాఠశాల ఏర్పాటు చేయడానికి వెళ్ళగా ఆమెకూడా తండ్రితోకలిసి వెళ్ళింది. ఆమె అక్కడ ఉంటూ మత పత్రికలకు వ్రాయడం ప్రారంభించింది. తన బాల్యంలో ఎరిగున్నవారిని గురించి, అప్పటి విషయాలను గురించి వ్రాస్తుండేది.

ఆమె రెవరెండ్ కాల్విన్ ఇ. స్టోని వివాహమాడింది. ఈయన ఆమె తండ్రితో పని చేసిన వ్యక్తి. పెళ్ళయిన తరువాత కొన్నాళ్ళదాకా ఏమీ వ్రాయలేదు. ఆమెకు అరుగురు సంతానం. అందువల్ల పిల్లలతోనే సరిపోయేది. టర్న్ మేన్ రాష్ట్రంలో బ్రన్స్ విక్‌లోని బోడిన్ కాలేజిలో ప్రొఫెసర్‌గా ఉంటున్న రోజులలో శ్రీమతి స్టో తన ప్రసిద్ధ నవల "అంకుల్ టామ్స్ కాబిన్" వ్రాసింది.

టెంటులో బానిసల క్రయవిక్రయాలు జరిగే మార్కెట్లను ఆమె కళ్ళారా చూచింది. రహస్యంగా తప్పించుకుపోయే నీగ్రో బానిసలకు తన తండ్రి, సోదరులు తోడ్పడడం చూచింది. నీగ్రోలు పడుతున్న హింసలను చూచి భరించలేకపోయింది. న్యూఇంగ్లండ్ నివాసి రావడంతో ఆమె సహనానికి గట్టు తెగిపోయినవి. తన బాధను తన భావాలను ఆ పుస్తకంలో గుప్పించింది.

ఈ పుస్తకం ముద్రణ అయి బయటికి వచ్చిన రోజుననే 3,000 ప్రతులు ఎగిరిపోయినవి. సంవత్సరం గడిచేటప్పటికి 120 ముద్రణలు వెలువడి 30,00,000 ప్రతులు అమ్ముడుపోయినవి. బానిస వ్యాపారపు కూర్చిత్వాన్ని, అమానుషత్వాన్ని గురించి యావత్తు జాతిని మేల్కొల్పగల ఒకతక్కని పుస్తకం వ్రాయవలసిందిగా తన పదిన వ్రాయవలసిందిగా తన పదిన అని అటూ అప్పుడే పూనుకున్నది.

తన తొలి నవల ప్రచురణ అయిన వెంటనే మరొక పుస్తకం కూడా ఆమె వ్రాసింది, ఇదీ బాగానే అమ్ముడు పోయింది. అయినా జనాన్ని అంతగా ఆకర్షించలేకపోయింది అందువల్లనే ఈ రెండవ పుస్తకం కాలగర్భంలో కలిసి పోయింది హారియట్ పెద్ద నాయకురాలూ కాదు. చేయి తిరిగిన పెద్ద కళాకారిణీ కాదు. అయినా ఆమె తొలి రచన అమెరికాను ఉర్రూతలూపివేసింది.

చారిత్రక దృష్ట్యా చూస్తే "అంకుల్ టామ్స్ కాబిన్" ఒక సాంఘిక, చారిత్రక పత్రం. ప్రెసిడెంటు అబ్రహం లింకన్ ఆమెను చూచినప్పుడు "ఈ చిన్న వ్యక్తి వ్రాసిన పుస్తకం ఇంత పెద్ద యుద్ధం చేయించింది." అన్నాడు, "అంకుల్ టామ్స్ కాబిన్" పుస్తకం గనుక వ్రాయడం ఆరంభించి పోతే అబ్రహం లింకన్ ప్రెసిడెంటుగా ఎన్నిక అయిఉండేవాడుకాడు," అని అమెరికన్ రాజనీతి కోవిదుడు చార్లెస్ సమ్నర్ అన్నాడు.

శ్రీమతి స్టో సమకాలికు లొకరు ఈ పుస్తకాన్ని, "బానిస వ్యాపారాన్ని—నిర్మూలించాలన్న దురాలోచనతో వర్గ ద్వేషాన్ని రెచ్చగొట్టడానికి వ్రాసిన వచ్చి అబద్ధాల పుట్ట" అని విమర్శించాడు. కాగా ప్రసిద్ధకవి లాంగ్‌ఫెలో దానిని "సాహిత్య చరిత్రలో మహా విజయంగాంచిన పుస్తకాలలో ఒకటి, దాని నైతిక ప్రభావాన్ని గురించి వేరుగా చెప్పనక్కర్లేదు." అన్నాడు.

ఈ పుస్తకం కంటే ఎక్కువ ప్రతులు అమ్ముడు పోయింది ఒక్క బైబిల్ మాత్రమే నంబారు.

ఆనాటి నాటక కర్తలు కూడా ఈ గ్రంథాన్ని మెచ్చుకొన్నారు. తన పుస్తకాన్ని నాటకంగా రూపొందించడం ఆమెకు ఇష్టంలేదు. కాని ఇదినాటకంగాకూడా గొప్ప పేరు తెచ్చుకుంది.

దేశంలో అనేక నాటక సమాజాలవారు దీన్ని ప్రదర్శించారు. ఇందువల్ల బానిస వ్యాపార వ్యతిరేక ఉద్యమానికి ఎంతో దోహదం జరిగింది. ఐరోపా ఖండంలో కూడా ఇది నాటకంగా ప్రదర్శింపబడింది.

శ్రీమతి స్టో తన గ్రంథంలో, బానిస వ్యాపారపు రెండువైపులను స్పష్టంగా వర్ణించింది.

ఇద్దరు బానిస యజమానులు - వెల్బీ అగస్టిన్, నెయిల్-క్లేర్ వారు పెద్దమనుషులు మరొక అతను - సైమన్ లెగ్రీ - మాత్రం నరమ దుష్టుడు. అటువంటి విలన్ నటూతో నభవిష్యతి అన్నంతగా చిత్రించబడ్డాడు. బానిస యజమానులలో ఇద్దరిని పెద్ద మనుషులుగా చిత్రించడంవల్ల ఆమె రచనకు విలువ పెరిగింది. 'ఫ్యూజిటివ్ స్లేవ్ లా'ను అమలు జరపడాన్ని అసంతృప్తి కలిగించేటంతగా బానిసత్వాన్ని తీవ్రమైన పుస్తకం ప్రేరేపించింది.

హారియట్ బీచర్ స్టో 1896లో దివంగతురాలైంది. ఆమెను చూస్తే ఈ వ్యక్తి దేశాన్ని ఉర్రూత లూగించిందంటే ఎవరు నమ్మలేరు.

'అంకుల్ టామ్స్ కాబిన్' వెలువడిన నాటినుంచి అమెరికాలో జీవితమే మారిపోయింది. ఈ మార్పు ఎంత త్వరగా జరిగిపోయిందంటే ఆమె నాడు చూసి నటువంటి మార్పు యుద్ధం కూడా ఈ నాడు కనబడదు.

ఈ నాడు అమెరికన్ జీవితంలో నీగ్రో ఒక గొప్ప బలమైన సజీవ శక్తిగా ఉన్నాడు నాడు శ్రీమతి స్టో చూచిన నీగ్రోకి, నేటి నీగ్రోకి తేడా చూస్తే ఈ మధ్య కాలంలో జరిగిన ప్రగతి కళ్ళ బోడ పడుతుంది. ఈ నాటి అమెరికా జనాభాలో దాదాపు నలభయ - 1,90,00,000 మంది - నీగ్రోలు. వీరిలో అనేకులు వ్యాపారులు, డాక్టర్లు, అధ్యాపకులు, రాజకీయ నాయకులు, విద్యావేత్తలు ఉన్నారు. రాష్ట్ర మంత్రి మండలిలో సమానమైన గౌరవ స్థానం పొందిన నీగ్రో కూడా ఉన్నాడు. ఆంతరిక్షంలో పోటీ కంటే కూడా జాతి వివక్షతను రూపుమాపడం ఎక్కువ ముఖ్యమైనదని అమెరికా న్యాయశాఖ మంత్రి (అటార్నీ జనరల్) రాబర్ట్ కెనెడీ అన్నాడు.



గానవినోది, అమెరికన్ మహాకవి శాండ్‌బర్గ్, వెనుక వున్నది ఆయన కుమార్తె మార్గరెట్. (శాండ్‌బర్గ్ కవితను గురించి "సాహితీ రంగం" శీర్షికకింద గత వారంలో ప్రత్యేక వ్యాసం వెలువడింది.)

సమస్యా పూరణం

అష్ట దిక్పాలకులలోన నాద్యుడైన
సురపతి వసించు దిశ మేది? సూర్యుఁ డేమి
యయ్యెను? బ్రదోషమునకు ముందన
గ్రమముగ
అరయఁ దూరుపు దిశ సూర్యుఁ డస్త
మించె.

శ్రీరామ వీరబ్రహ్మకవి

* * *

భారతీయ వేదాంత విజ్ఞాన
జ్ఞానిష్ఠా వివేకానంద సాంఖ్యారి శ్రీ యం
నిద్ధి పొందినవాడె మోహించె భూ వచ్చేనన్
"అల్ ప్రతిసాగుకు అడునుగో వీరుకు
యి కాగలదని
జి. వి. ఎన్. శ్రీరామశర్మ

* * *

కౌరవేశ్వరుఁ డరిగి సంగ్రామసీమ
కతి ముదంబున గద దాల్చి హస్తమంద
శత్రువులతోడ సమరంబు సలుపఁబూని
యరయఁ దూరుపు దిశ
సూర్యుఁ డస్తమించె.

కోగంటి దుర్గామల్లికార్జునరావు

* * *

హాస వదనయై నెగడి కల్లారకన్య!
కినరుహాంగన గికురించు పిధుఁడు దోచె!
షోడిశకళాప్రపూర్ణుఁడై సొంపలరఁగ
నరయఁ దూరుపు దిశ సూర్యుఁ డస్తమించె.

జవంగుల యల్లమంద భాగవతార్

* * *

పలిత మెద్దియు? రాత్రి స్వప్నంబులోన
పర్వతంబులు వినువీథి బరుగువెత్తె
వాటి లింగెను జాబిల్లి ఆవ్రక్కలయ్యె
నరయఁ దూరుపు దిశ సూర్యుఁ డస్తమించె.

జె. మురళీకృష్ణ

* * *

దారుతరమైన దిగసాపసాన వేళ
విరహులను దాకు పేక్క పూవింటితోడు
దాలిచిన శత్రు మనగ ఎంద్రమదు దోచె
నరయఁ దూరుపు దిశ సూర్యుఁ డస్తమించె.

చిమట సత్యనారాయణరావు

పాశ్చాత్య విజ్ఞాన కిరణముల్ ప్రసర జేయు
రవి కవీంద్రుని మృతిచేత రహిరొలంగి
చీకటిన్ మ్రగ్గు పాశ్చాత్య లోకమునకు
నరయఁ "దూరుపు దిశ సూర్యుఁ" డస్త
మించె.

గెడ్డాపు అప్పలస్వామి

* * *

అవని వర్షర్తు దినముల నంబరమునఁ
గరలు జలదాళి జీకట్లు కడలుకొనగ
నవు చొకడు చలోక్తి నిటులనియె:
"జాగాల నరయఁ దూరుపు దిశ సూర్యుఁ
డస్తమించె!".

ఆర్. వి. రవి

* * *

అల్లనల్లన యపరాబ్ధి కరుగు సౌంద్య
రాగరంజితమైన సూర్యాస్తమయపు
ఛాయ అపరాబ్ధి కోరు శోభాయమాన
మరయ తూరుపు దిశ సూర్యుఁ
డస్తమించె
"కోకిలవాయి"

* * *

పాశ్చాత్యత్వ తిమస్సును బాఱద్రోలి
పునతమంబైన స్వాతంత్ర్య కాంతి నిచ్చి
తనిన గాంధిని అనిరి పాశ్చాత్యు లిట్టు
లరయఁ "దూరుపు దిశ
సూర్యుఁ డస్తమించె"

పప్పు కన్నారావు

* * *

దూరి ప్రాన్యశిఖరాలకు పేడుపైన
ఛాయతారుని నల నీతి ఛాన్కడుందు
గాంది. దుఃఖాన ముంచి స్వర్గంబు నేరె
అరయఁ దూరుపు దిశసూర్యుఁ డస్తమించె.

వై. జోషి

* * *

ప్రాగ్దిశాంగన సత్ఫాల భాగమందు
బొట్టువెట్టె ననంగ నభ్రార్ధ చంద్రు
డుదయ మందెను పూర్ణిమా సుదినమందు
నలరఁ దూరుపు దిశ సూర్యుఁ డస్తమించె.

శేలం వెంకటకృష్ణారెడ్డి

* * *

సంజ ప్రార్థన సమయాన సాహసించి
గాల్చె కాల్చంగ నదరయత గాంది నిటుల
నిలను గూలెను శ్రీరాము దలచుకొనుచు
నరయ దూరుపు దిశ భాను డస్తమించె.

గంగరాజు వెంకటపున్నయ్య

సమస్య

అడిదము సూరకవి పూర్తిచేసిన ఒక సమస్య:

"పుట్టెడ నద్వైను,
పులి తోక గొట్టెడి రబలె"

దీన్ని అడుసిన వరిత్రకు సమస్యయించే ఇతివృత్తంతో పూరింపవలసిందిగా కోరుతున్నాము —ఎడిటర్, 'ఆంధ్రజ్యోతి'.

సవరణ

"యాదు వ్యతిరేకుల పూతుకుర్య"

అనే శీర్షికకింద నిన్న మూడవ పేజీలో వెలువడినవార్తలో ఇంగ్లీషుమంచి అనువదించడంలో పొరపాటు జరిగినందున దీనిని సవరిస్తున్నాము. ఈ వార్త మొదటి పేరా చివరి వాక్యాన్ని కింగివిధంగా సవరించి చదువుకోవలసి మనవి:

"కాలుతున్న సిగరెట్లతో ఆ తర్వాత అమెకు వాతలు చేశారు"

—ఎడిటర్, "ఆంధ్రజ్యోతి".

పల్లె జంట ప్రణయ గాథ

రోమియో - జూలియట్, లైలా - మజ్ను, అనార్కలి మొదలైన కథలకు ఆధారాలు కథలు వ్రాసిన గ్రంథాలే. నండూరి వెంకట సుబ్బారావుగారుకూడా 'ఎంకిపాటలు' వ్రాసి మన కొక పల్లె జంట ప్రణయగాథను పరిచయం చేశారు. ఇందులో నాయికా నాయకులు విద్యాధికులు కారు; పూర్వపు రాజకుమార్తె, రాజకుమారులు కాదు; ధనవంతుల బిడ్డలు కాదు; పొలంపని చేసే పల్లెవాసులు.

ఎంకి పల్లెపడుచు.

"అంసల్లె బొమ్మల్లె
అందాల బరిణల్లె
సుక్కల్లె నా యెంకి"

పల్లెలో తిరుగుతూ వుంటే ఎవ్వరూ రూరు కోగలరు. నాయుడు బావ కన్ను పడింది. నాయికా నాయకులు ప్రేమించుకున్నారు. పల్లెలో ఎందరో యువకు లుండగా నాయుడు

శ్రీ
టి. ఎస్. చలం

బావమీదనే ఎంకి చూపు పడానికి కారణం లేక పోలేదు. నాయుడు మంచి పాటలు పాడి పల్లెలో పేరు సంపాదించాడు.

"నా పాటె పాటంట నా మాటె మాటంట
నలుగురస్తలు నేరి నను మెచ్చుతావుంటె
నూరాలి నా యెంకి నూవు లా మేళ"

ఎంత ప్రేమ వున్నా ఎంకి తన మనసులో దాచుకొనేదిగాని పైకి కనబడనిచ్చేది కాదు. నాయుడుకు కూడా తనమీద ప్రేమ వుందో లేదో అని పరీక్షించడానికి అతన్ని ముప్పతిప్పలు పెట్టింది, ఎంకి. మన స్త్రీత్వం అర్థం కాక నాయుడుకు కోపంవచ్చి-

"నాకాసి సూస్తాది నవ్వు నవ్విస్తాది
ఎల్లి మాటాడిస్తె యిసిరి కొడతాది
పల్లెళ్లుదాటంటె పాణ మాగదురా"

అనేవాడు.

మనసులు కలిశాయి. మాటలు కలిశాయి. ఇప్పు డిక విడిపోలేదు. వీ రెంత అమాయకులైనా సంసు మంటే భయపడేవారు. అమ్మలక్కలంటే "హడల్". ఆము రాతిరి వేళ నాయుడు ఇడుపు గిడుపు మాని, ఎంకి యింటికి వెళ్లి "దొడ్డి తోవ కల్లె తొంగి నూడం గానె" ఎంకి "తోటకాడె వుందు తొర గొస్త నన్నాది"

ఎంకికోసం నాయుడు ఎదురు చూస్తూ వుంటాడు, "ఎనకాలగా వచ్చి, ఎవురువో" రంటాది. ఇద్దరూ నవ్వుకుంటారు. మూర్ఖుడుగా మాట్లాడుకుంటూ మంచె క్రిందకు వెడతారు. గోనెపట్టామీద గొంగడి వేసుకొని కూర్చొంటారు. అర్ధ రాత్రి. ఇద్దరు యువతీయువకులు. వచ్చని చేను. పండు వెన్నెల. కులాసాగా కులుకుతూ కాలం గడపడానికి ఇంకా ఏం కావాలి.

"మల్లీ యెస్పటల్లె తెల్లారబోతుంటె,
నెందుర్నుణ్ణీ తిట్టు నా యెంకి
నూరియుణ్ణీ తిట్టు నా యెంకి"

కోడికూత వినవడేసరికి ఎంకి నాయుడిని వెళ్ళిపొమ్మనేది.

"కోడి గూసేసరికి కొంప కెళ్ళాలి నీ
కోసరమె నెవుతాను కోప మెద్దంటాది
ఎంత నేవున్నాను యిడిసి పెట్టాలేవు
తగువోళ్ళలో మనకి తలవంపు లంటాది"

తానుకూడా—

"ఎన కెనక సూత్తానె యెల్లుతా వుంటాది"

ఎంకి, నాయుడుల ప్రేమ కలాపాలు పల్లె వారందరికీ తెలిసినవి. అమ్మ అక్కలు పుణ్యమా అని అమ్మా నాన్న లకుకూడా తెలిసింది. పెద్దలకు తెలిసే సరికి పిల్లలను కట్టు దిట్టం చేశారు. కావ్యంలో విప్రలంభ శృంగారం ప్రారంభమైంది. నాయికీ నాయకులకు ఎడబాటు కలిగింది.

ఆ రోజు ఎంకి రాలేదు. నాయుడకు మతి పోలుంది. "యా దుంటివే యెంకి యాదుంటివే" అంటూ పూర్తంతా గాలిస్తున్నాడు. ఏడుపు వస్తున్నది. ఎంకిమీద కోపం వచ్చింది. చెట్టు క్రింద కూర్చొని ఎంకిని తిడుతున్నాడు-

"రావొద్దె నాసక్క రాబొద్దె యెంకి!
ఆ పొద్దు నున పొత్తు లయిపోయె నెంకి!
నీమీద పాణాలు నిలుపుకొంటా వచ్చి
అర్ధరేతిర్లోనే అడివంత తిరిగానె!
గట్టెక్కి నూశాను! పుట్టెక్కి నూశానె!
కల్ల కపటము లేని పిల్ల వనుకున్నానె.
ఏడ నువ్వుండావొ మేళ్ళన్ని బూడానె
ఏటి సేస్తుండావొ యీళ్ళటు ణ్ణడిగానె"

తన విషాద గాథను చెట్లకు, పుట్లకు చెప్పుకుంటున్నాడు. తాను ఏ పాయసం తెచ్చుకున్నా ఎంకికి పెట్టంచే తినేవాడు కాదు. మంచి అతిలిగా వుంది. మామిడి తోట కెళ్ళాడు. మంచి వండుకోసి తిందా మనుకొనే సరికి ఎంకి గుర్తుకు వచ్చింది.

"మా మిడి తోట కెళ్ళి
మంచి కం చోటి కోస
ఏటొగాని వోట్టేసై
ఇనమై పోయిందోదా"

ఎంకికోసం తపించిపోతున్నాడు. ఆమె తెలియలేదు. ప్రతిరోజు కలసికొనేవారు. ఒక్కరోజు కనపడకపోతే, నాయుడకు పిచ్చెక్కినట్టుంది.

"మావోడి మనసల్లె మరుగుతా
దమ్మా!
"సెంద్రవంకలో యేమి నిద్ర దున్నదే?"
"వాంక పోగానె మా వోడొస్తా
దమ్మా!"

తండ్రుడు వెళ్ళగానే వస్తాడని ఎదురు చూసింది. కాని రాలేదు. వాళ్ళు ఎన్నికష్టాలు వచ్చినా విడిపోకూడదని బాసలు చేసుకున్నారు. వస్తా డని ఆశపుంది. విధిఅనుకూలిస్తుంటో లేదో అని భయం కూడా వుంది. నాయుడు రావాలంటే మాటలా! పెద్దలను ఎదిర్చి రావాలి. పల్లెలో సంఘాన్ని ఎదిరించి బ్రతకడం కష్టం. అదే ఆలోచిస్తున్నది.

"నన్నిడిసిపె ట్టెల్లి నాదె
నా రాజు
మొన్న తిరిగొస్త నన్నాదె;
నీకైన వోడె నా రాశె గుంటాదొ
కళ్ళల్లో నత్తెముగ కటినట్టుంటాదె!"

ఎంత సేపటికీ రాకపోతే ఇంటికి వెళ్ళిపోయింది. తెల్లవారిన తరువాత మామూలు ప్రకారం పూలు తీసికొని గుడికి వెళ్ళింది. నాయుడు బావను చూసిందమని దేవుని అనుగుదా మనుకుంది. దుఃఖం పొర్లుకొచ్చింది. ఆపగలేకపోయింది. దేవుని ఏడుగుగా నాయుడు బావను తలచుకుంటూ నిలుచుండింది.

(సశేషం)

కుష్ఠువుల డాక్టర్‌గారి రాక!

మా డాక్టరుగారగు వైద్యశ్రీ
గ్రంథే రఘురామ గుప్తగారు
ఈ క్రింద వివరింపబడిన ప్రకారము పర్యటించెదరు

కడప, చిత్తూరు, తిరుపతి, నెల్లూరు, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, బరంపురం, తుని, వరంగల్, హైదరాబాద్, అనంతపురం పట్టణముల రాక!!!

29-6-62 శుక్రవారము;
30-6-62 శనివారము
హనుమాన్ టాకీస్, రాజమండ్రి.

2-7-62 సోమవారము
"రాజా క్వార్టర్స్" అల్లిపురం జక్షన్, వాల్తేర్ R S.

4-7-62 బుధవారము
జి. వి. వి. శెట్టిగారి సత్రం, రైల్వే స్టేషన్ సమీపములో, బరంపురం.

6-7-62 శుక్రవారం
సమయమంతుల సోమరాజు గారి సత్రం, తుని.

8-7-62 ఆదివారము
రూమ్ నెం. 5, యాస్రిబ్ లాడ్జింగ్, హనుమకొండ (వరంగల్).

10-7-62 మంగళవారం; 11-7-62 బుధవారం
రూమ్ నెం. 17, శంకర్‌షేర్ హోటల్, అఫ్‌జల్‌గంజ్, (గౌలిగూడ చమన్ దగ్గర) హైదరాబాద్.

14-7-62 శనివారం
శాంతినివాస రిపైరింగ్ షాప్పు (పిఠుర పర్దింగ్స్), అనంతపురం.

కుష్ఠు, బొల్లి, మేహమర్మములు, మేహ పొడలు, మేహ గ్రంథులు, నపుంసకత్వము, పక్షవాయువు, లోదలు, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి. బి., డయాబెటిస్ (చక్కెర వ్యాధి), సుఖవ్యాధులు, క్యాన్సర్, సమస్త మొండి వ్యాధులకు సలహాలు, ఔషధములు, ఇవ్వబడును. కేటలాగులు కోరికపై ఉచితముగ పంపబడును

డాక్టరుగారితో సంప్రదించుటకు రుసుము రు. 5-00

పాతరోగులకు సలహా ఉచితము

గమనిక: డాక్టరుగారివద్ద ఔషధములు లభించును. ఔషధములు తీసికొనగోరువారు డాక్టరుగారికి పూర్తి మొత్తము చెల్లించి తీసికొనవచ్చును. ఔషధమునకు ఆర్డరిచ్చువారు డాక్టరుగారికి కనీసము రూ. 20-00 లు అడ్వాన్సుగా చెల్లించిన, మిగతా పైకమునకు ఔషధములు కంచెనీ నుండి వి.పి.గా పంపబడును.

ఫోన్ నెం: 22.
టెలిగ్రామ్సు: 'బిప్సిన్'.
మార్కాపురం,
కర్నూలు జిల్లా.

ఇట్లు,
మేనేజరు,
అమరజ్యోతి ప్రొడక్ట్స్,
పి. బి. నెం. 26.

ఇట్టి కొంటె బాలుని చక్కగా పోషించాలంటే, మీకు చేతనాదాపు వుండాలి... అసలు ఆతనిని మీరు పరిశుభ్రంగాను, పొగరుగాను వుంచటకు మళ్ళీ మళ్ళీ బట్టలు తొడుగుతూంటారి.

ఇంకా నడుం, నవరైట్ నమ్ము కాపాడుతున్నది. దాని పనితనం వలన అతని బట్టలను బాగా శుభ్రపరుస్తుంది.

మళ్ళీ మళ్ళీ పుట్టుకుదలో ఏమాత్రమూ శ్రమలేదు, శుద్ధమైన నల్పు లక్షణంలోనే.

మార్కెట్లోనుండి లగకపెంగ్ మార్కెట్ లోగల క్రొత్త 54 అంగుళపు శ్రీమతి, కనుల వాడ్డాని ఇలా చెప్పుకొన్నది, 'అబ్బాయకుండా దగ్గరైట్ వంటి నల్పు మరేదీ లేదు.'

సన్‌లైట్

మీ బట్టలకు వరప్రసాదం!

SUNLIGHT SOAP

కాంతిస్థాన లీవర్ ఉత్పత్తి

S.L.I.-XII.T.L.

భూమి శిస్తు బిల్లు సెలక్టు కమిటీకి నివేదన

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నిర్ణయం

సమావేశం నుంచి ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 26—

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నేడు భూమి శిస్తు హెచ్చింపు బిల్లును సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపింది.

అంతకు పూర్వం ప్రతిపక్ష సభ్యులు సభనుంచి వాకౌట్ చేశారు.

సెలెక్టు కమిటీ తన నివేదికను అసెంబ్లీ వచ్చే సమావేశం నాటికి సమర్పించాలని ప్రతిపక్షాలు చేసిన సూచనను ప్రభుత్వం మన్నించనందుకు నిరసనగా సభలో వున్న 86 మంది ప్రతిపక్ష సభ్యులు సభనుంచి బయటకు వెళ్ళిపోయారు.

అంతకు పూర్వం ప్రతిపక్షాలు ప్రతిపాదించిన మూడు సవరణలుకూడా వీగిపోయాయి.

బిల్లును ప్రజాభిప్రాయానికి పంపాలన్న శ్రీ నాగిరెడ్డిగారి సూచన వీటిలో ఒకటి.

ఈ బిల్లును అయిదు సంవత్సరాలపాటు వాయిదా వేయాలని స్వతంత్ర పార్టీ సభ్యులు ఒకరు ప్రతిపాదించిన సవరణ మరొకటి.

సెలెక్టు కమిటీ తన నివేదికను రూల్సు ప్రకారం మూడు నెలల లోపున సమర్పించవచ్చునని, పైగా రెవిన్యూ మంత్రి ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపాలన్న ప్రతిపాదనలో ఒక గడువును సూచించలేదని. స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి వివరించారు.

ప్రస్తుత కార్యక్రమం ప్రకారం జులై 28 వ తేదీ నాటికి సెలెక్టు కమిటీ తన నివేదికను అందజేయవలసివుంటుంది. జులై 30 31 తేదీలలో దానిపై సభ చర్చిస్తుంది.

అంతకు పూర్వం రెండు రోజులుగా జరిగిన చర్చకు రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి సమాధానమిస్తూ, పన్నులు వాటిని వేయలేని వారిపై విధించడం జరగదని వివరించారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా, ప్రణాళికా కార్యక్రమాలకు ధనాన్ని సేకరించాలి అంటే కొత్త పన్నులు తప్పనిసరి అయ్యాయి అయన అన్నారు.

ఈ బిల్లుపై మొత్తం 11 గంటలసేపు జరిగిన చర్చలో 32 మంది సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ రామచంద్రారెడ్డి తన ప్రసంగంలో [illegible] అన్నారు. [illegible] కాదు. అవి నూటికి 38 [illegible] మాత్రమే పెరిగినవి.

"అయితే ఉత్పత్తి కూడా నూటికి 50 వంతులు పెరిగింది. భూమి ధరలు అరు నుంచి పది రెట్లు వరకు పెరిగినవి. ఇవన్నీ దృష్టిలో వుంచుకొనే ఈ బిల్లు రూపొందించబడింది.

"పన్నులు ఎక్కువచేయడం ప్రభుత్వానికి కూడా బాధగానేవుంది. ఒక్క ప్రతిపక్షానికి మాత్రమే హృదయం వున్నదని కొనరాదు. భావితరాల వారి అభివృద్ధికోసం ప్రణాళికలు అవసరం. ఆ ప్రణాళికలకు పన్నులు అవసరం.

"సభ్యులు చర్చలో తమ అభిప్రాయాలను, విమర్శలను నిర్మాణాత్మకంగా అందజేశారు. అయితే బిల్లు ముఖ్యోద్దేశాలు చెప్పేటపుడు మార్పులు ఎప్పుడు తీసుకురావాలో చెప్పడానికి బదులు ఇది ప్రజావ్యతిరేకమైన బిల్లు అనే ధోరణిలో మాట్లాడడం సక్రమం కాదు.

"ప్రజా వ్యతిరేకమైన బిల్లును తేవాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. ఈ బిల్లును ఎన్నికలముందు తేవలసినదని కొందరన్నారు. ఎన్నికల పరమావధి ఈ బిల్లు కాదు. అనంతరామన్ కమిటీ పన్నులు హెచ్చించే విషయంలో చేసిన సూచనను పరిశీలన జరిపి ఎంతవరకు వాటిని అమలు చేయడం సాధ్యమో అంతవరకు మాత్రమే అమలు చేయాలని సంకల్పించాము.

"రైతులపై వారు మోయలేనంత భారం మోపడం ప్రభుత్వం ఉద్దేశం కాదు. ఈ బిల్లులో ఇంకా వివరంగా పరిశీలించవలసిన అంశాలను సెలక్టు కమిటీ స్థాయిలో చర్చించవచ్చు. ప్రభుత్వం రైతులకు చాలా సౌకర్యాలు కల్పించింది. ఇంకా కల్పిస్తున్నది.

"కరాచి కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రభుత్వం విస్మరించి వ్యవహరిస్తున్నట్టు ప్రతిపక్ష నాయకుడు చేసిన ఆరోపణ సరికాదు. కాంగ్రెస్ తన సిద్ధాంతాలను ఎన్నడు మరువబోదు. వాటి ఆచరణ విషయమై కేంద్రం ఎప్పటికప్పుడు సలహాలు ఇస్తూనేవున్నది.

"ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలలో భూమి శిస్తు విషయంలోవుండే వ్యత్యాసాన్ని తొలగించడానికై ఈ బిల్లు తెస్తున్నాము.

"కొన్ని ప్రాంతాలలో ఈ శిస్తునూటికి 20 నుంచి 40 వంతుల వరకు మాత్రమే హెచ్చగలదు"

శ్రీ రామచంద్రారెడ్డి తన ప్రసంగానంతరం బిల్లు మొదటి పఠనాన్ని ఆమోదించవలసినదని సభవారిని కోరగా ఓటింగ్ జరిగింది. అనుకూలంగా 125 మంది వ్యతిరేకంగా 32 మంది ఓటు చేశారు.

ప్రతి పక్షాల వారు వాకౌట్ చేసిన తర్వాత బిల్లును జాయింటు సెలక్టు కమిటీకి పంపాలన్న తీర్మానాన్ని సభ వారు ఆమోదించారు.

సెలెక్టు కమిటీలో ఈ క్రింది వారు సభ్యులుగా వున్నారు.

శ్రీయుతులు నూకల రామచంద్రారెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి, ఎం. సత్యంరాజు, పి. వి. నరసింహారావు, జలగం వెంగళరావు, టి. లక్ష్మీకాంతారావు, లక్ష్మీనాయుడు, లక్ష్మీరెడ్డి, అల్లూరి బాపిరెడ్డి, అల్లం కృష్ణయ్య, దాట్టం శ్రీరామమూర్తి, కె.వి. రెడ్డి, సి. హెచ్ రామకోటయ్య, రామచంద్రరావు కల్యాణి, కె.వి. నారాయణరెడ్డి, ఎం.వి.ఎస్. సుబ్బరాజు, తెన్నేటి విశ్వనాథం, గొతు లక్ష్మన్న, పుచ్చలపల్లి సుందరయ్య, కె. గోవిందరావు, కె. సత్యనారాయణ, కె. ఎల్. నరసింహారావు, కులశేఖరరెడ్డి, ఎస్. జగన్నాథం.

భారతీయులకు పోర్చుగల్ ఆదేశం

లిస్బన్‌కు ఇండియా నిరసన తెలిపే సూచన

న్యూఢిల్లీ, జూన్ 26 — పోర్చుగీసు వలసలలోని భారతీయుల నివాస అనుమతి పత్రాలను రద్దు చేస్తూ, వారి ఆస్తులను జప్తు జరుపుతూ ఉత్తర్వు జారీచేసినందుకు లిస్బన్‌కు, ఇక్కడి అరబ్ రిపబ్లిక్ రాయబార కార్యాలయం ద్వారా ఇండియా నిరసన తెలియ జేయగలదని తెలుస్తున్నది.

ఈ చర్య రెండు ప్రభుత్వాలకు మధ్య కుదిరిన ఒప్పందానికి విరుద్ధమని ఇక్కడి అధికార వర్గాలవారు భావిస్తున్నారు.

ఈ ఒప్పందం ప్రకారం తన వలసలలోని భారతీయులు అక్కడనుంచి వెళ్ళిపోవడానికి తగిన గడువును ఇవ్వడానికి పోర్చుగల్ అంగీకరించింది.

బ్రిటన్ వెళ్ళే యాత్రికుల సౌకర్యార్థం కామన్‌వెల్త్ వలస నిరోధక చట్టం నిబంధనలను వివరిస్తూ బ్రిటిష్ హైకమీషనరు వారు ఒక కరపత్రాన్ని జారీ చేసినట్టు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని బొంబాయి వార్త.

గ్రామదాన ప్రాంతాలలో వ్యవసాయం అభివృద్ధి

సహకార సంఘాలద్వారా ఆర్థిక సహాయం

చేయడానికి కోటిరూపాయలు కేటాయింపు

న్యూఢిల్లీ, జూన్ 26—

గ్రామదాన ప్రాంతాలలో వ్యవసాయ ఉత్పత్తులను అభివృద్ధిపరచే నిమిత్తమై సహకార సంఘాలద్వారా ఆర్థిక సహాయం చేయడానికి ఒక కోటి రూపాయలు లభ్యమవుతాయని ఒక అధికార ప్రకటన తెలుపుతున్నది.

వ్యవసాయ పరికరాలు, విత్తనాలు కొనుక్కోవడం, పశువుల పాకలు, గిడ్డంగులు నిర్మించుకోవడం మున్నగు వ్యవసాయాభివృద్ధికర విషయాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఆర్థిక సహాయం చేస్తారు.

[illegible] సహాయం దీర్ఘ, స్వల్ప, మధ్య [illegible]

[illegible] 39-47 [illegible] న్యూఢిల్లీ, జూన్ 27 — [illegible]

వ్యవసాయ ఉత్పత్తి పెరగాలంటే సహకార సంఘాలు ఏర్పడినప్పుడే గ్రామదాన ప్రాంతాలలోని భూదాన భూములకు కూడా ఈ ఆర్థిక సహాయం లభిస్తుంది.

భూదానం, గ్రామదానం ఉద్యమాలు బాగా ప్రచారంలోకి వచ్చిన తరువాత గ్రామదాన ప్రాంతాలలో వ్యవసాయాభివృద్ధికి చెప్పుకోతగినంతగా ఆర్థికసహాయం లభ్యం కావడం ఇదే ప్రథమం.

ఈ సహాయాన్ని పూర్తిగా ఉపయోగించుకొనడానికి వెంటనే తీసుకోవలసిన చర్యలను గురించి అఖిల భారత సేవా సంఘంను సమన్వయపరిచే విషయంపై నిన్న ఇక్కడ జరిగిన జాతీయ సలహా సంఘం సమావేశంలో చర్చించారు.

గ్రామదాన ప్రాంతాలలో భూమి హక్కు గ్రామ సభలకు వుంటుంది కాబట్టి, వ్యవసాయోత్పత్తుల అభివృద్ధికి తగిన సహాయాన్ని సహకార ఆర్థిక సంఘాలు అందజేయలేక పోతున్నాయి.

ఆయినా ఇంతవరకు 271 సహకార సంఘాలు ఏర్పాటు అయ్యాయి.

సమాజాభివృద్ధి, సహకార మంత్రిత్వ శాఖ, ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ, ప్లానింగ్ కమిషన్ చర్చలు జరిపిన కారణంగా ఈ కోటి రూపాయల కేటాయింపు జరిగింది.

రాష్ట్రాలకు వాటి ప్రాంతాలలోని గ్రామదాన ప్రాంతాలలో ఏర్పడిన సహకార సంఘాల సంఖ్యనుబట్టి ఈ మొత్తంనుంచి జరిగే కేటాయింపుగురించి ఆయా రాష్ట్రాలకు సమాజాభివృద్ధి, సహకార మంత్రిత్వ శాఖ తెలియజేయాలని అంగీకరించారు.

సహకార సంఘాలు ఏర్పాటుకాని రాష్ట్రాలకు కూడా ఈ ఆర్థిక సహాయం లభ్యం కాగలదని తెలియజేయడం జరుగుతుంది.

పంచాయతీరాజ్ ఆశయాన్ని ప్రచారం చేయడానికి అఖిలభారత సర్వ సేవా సంఘం అంగీకరించింది.

సేవా సంఘం నియమించిన సభ్యులకు, సమాజాభివృద్ధి కార్యక్రమం క్రింద దేశమంతటా ఏర్పాటయ్యే శిక్షణ శిబిరాలను సందర్శించడానికి సౌకర్యాలను కలిగించాలని అంగీకరించారు.

ఇప్పుడు కేటాయించబడిన ఆర్థిక సహాయాన్ని పూర్తిగా వినియోగించుకొనడానికి వీలుగా సహకార సంఘాల ఏర్పాటును త్వరితం చేసే విషయంలో గ్రామదాన ప్రాంతాలలో సన్నిహిత సంబంధాలు కలిగివుండడానికి సర్వ సేవా సంఘంవారు అంగీకరించారు.

ఈ సమావేశానికి సమాజాభివృద్ధి మంత్రి శ్రీ ఎస్. కె. దే అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో పాల్గొన్న సేవాసంఘం ప్రతినిధులు శ్రీయుతులు జయప్రకాశ్ నారాయణ్. కె. అరుణాచలం, ఆర్. కె. పాటిల్ ప్రభాకర్‌జీ, సిద్ధరాజ్ ధడ్డా.

కేంద్ర ఉపమంత్రులు శ్రీ బి. ఎస్. మూర్తి, శ్రీ ఎస్. డి. మిశ్రా, కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టం థానుపిళ్ళై, బీహార్ కార్మిక మంత్రి, కేంద్ర సమాజాభివృద్ధి, సహకార మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

పంజాబు గవర్నర్ పదవి

శ్రీ గాడ్గిల్ రాజీనామా ఆమోదం సంభవం

న్యూఢిల్లీ, జూన్ 26—పంజాబు గవర్నర్ పదవికి శ్రీ ఎస్. వి. గాడ్గిల్ రాజీనామా త్వరలో ఆమోదించబడగలదని తెలుస్తున్నది.

తాను గవర్నర్ పదవికి రాజీనామా ఇస్తున్నట్టు శ్రీ గాడ్గిల్ నిన్న సిమ్లాలో ప్రకటించారు. సిమ్లా పురపాలక సంఘం తన గౌరవార్థం జరిపిన సన్మానంలో శ్రీ గాడ్గిల్ సంప్రదాయానికి భిన్నంగా తన రాజీనామాను ప్రకటించారు.

గవర్నర్ పదవికి రాజీనామా చేయాలన్న అభిలాషను గత కొంత కాలంగా ఆయన వ్యక్తంచేస్తున్నట్టు తెలియవచ్చింది. తిరిగి రాజకీయాలలో ప్రవేశించగలనని కూడా ఆయన చెబుతూ వచ్చారు.

ఇలా రాజకీయాలలో తిరిగి ప్రవేశించాలన్నది ఆయన రాజీనామాకు ప్రధాన కారణమో, లేక పంజాబు ముఖ్యమంత్రితో ఆయనకు ఏవైనా విభేదాలు ఏర్పడినవో తెలియలేదు.

శ్రీ కృష్ణమేనన్

బొంబాయి, జూన్ 27— ఇండియా రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమేనన్ న్యూయార్క్‌లో భద్రతా సంఘ సమావేశంలో పాల్గొన్నతర్వాత స్వదేశానికి తిరిగి వస్తూ నేటి ఉదయం విమానంలో లండన్ నుంచి ఇక్కడకు చేరుకున్నారు.

ఆయనకు విమానాశ్రయంలో బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, ఉన్నతస్థాయి అధికారులు సమేతంగా పెక్కుమంది ప్రముఖులు స్వాగతం చెప్పారు.

బంజరుభూములపంపిణీకి ప్రత్యేక సిబ్బంది

ఉద్యోగ కాలపరిమితిని పొడిగించే ప్రతిపాదన లేదని రెవిన్యూమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 26—

బంజరు భూముల పంపిణీకి నియమించబడిన ప్రత్యేక సిబ్బంది ఈ నెలాఖరువరకు ఆ ఉద్యోగాలలో వుంటారని, వారి ఉద్యోగ కాలపరిమితిని పొడిగించడం జరగదని రెవిన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి నేడు అసెంబ్లీలో తెలియజేశారు

శ్రీ డి. సీతారామయ్య అడిగిన ప్రశ్నకు వేల సమాధానమిస్తూ, ఈ పంపకం పని మామూలు సిబ్బంది ఇతరపైన నిర్వహిస్తారని చెప్పారు.

కొన్ని అనుబంధ ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ, ప్రత్యేక సిబ్బందికూడా రప్పించడానికి అన్ని విధాల ప్రయత్నాలు ఆ పనిని నూటికి నూరు వంతులు పూర్తి చేయలేదని అన్నారు.

మరొక ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, బంజరు భూములపైన వాటిని పంపిణీచేసే ముందు ఎన్ను విధించే ప్రతిపాదన లేదని తెలియజేశారు.

ప్రాజెక్టులవల్ల ధృతి నే భూములను వేలంవేసే సమస్య పరిశీలనలో వుందని శ్రీ రామచంద్రారెడ్డి తెలిపారు.

కృష్ణా జిల్లా తిరువూరు తాలూకాలోని రెడ్డిగూడెం హరిజనులు సాగుచేసుకొంటున్న భూములను రాజకీయ బాధితులకు కేటాయించడం జరగదని ఆయన శ్రీ వి. విశ్వేశ్వరరావు ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు.

అటువంటి భూములను వేటినీ రాజకీయ బాధితులకు కేటాయించడం, అటువంటి భూములనుంచి రైతుల నెవ్వరినీ ఖాళీ చేయించడం జరగలేదని మంత్రి వివరించారు.

ఆభూములు చాలాకాలంగా హరిజనుల చేతులలో వున్నాయని. రాజకీయ బాధితులకు అంతక్రిపూర్వం తేదీలతో మంజూరుచేయడం జరిగిందని శ్రీ విశ్వేశ్వరరావు అనగా, అదే కనక నిజమైతే అన్యాయమైన విషయమని శ్రీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

హరిజనులను భూములు ఖాళీ చేయించడంపై విచారణ జరప వలసిందిగా కలెక్టర్‌ను ఆదేశించడం జరిగిందని, హరిజనులను ఖాళీ చేయించడం జరిగినట్టు తాను భావించడం లేదని కలెక్టర్ తెలిపా[illegible] అధికారి [illegible]

గ్రామోద్యోగులను నియమించడానికి ముందుగా గ్రామాలను తిరిగి పరీక్షించే ప్రతిపాదన రెవిన్యూబోర్డు పరిశీలనలో వున్నదని, ఇంతవరకు ఆ విషయంలో ప్రభుత్వం ఏట్టి నిర్ణయం తీసుకోలేదని రెవిన్యూ మంత్రి మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు.

ఈ విధంగా తిరిగి వర్గీకరించే ప్రతిపాదనను ఉన్నితన్ కమిటీ సిఫార్సు చేసిందని ఆయన చెప్పారు.

అనేక అనుబంధ ప్రశ్నలకు శ్రీ రామచంద్రారెడ్డిసమాధానమిస్తూ, ఉన్నితన్ కమిటీ సిఫార్సులు రహస్యమైనవని, అందుచేత వాటిని వెల్లడించడానికి నిరాకరించారు.

అంతట శ్రీ పిల్లలమర్రి మాట్లాడుతూ కమిటీ నివేదిక రహస్యమైనది కావచ్చునా అని పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు.

కమిటీ నివేదిక రహస్యం కావచ్చునా అన్న విషయంపై అభిప్రాయాన్ని తెలపాలని శ్రీ తెన్నేటి విశ్వనాథం స్పీకర్‌ను కోరారు.

ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చిన తరువాత, ప్రభుత్వ నిర్ణయాలతోపాటు, కమిటీ సిఫార్సులను ప్రచురించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.

మాజీ ఎస్టేట్ ప్రాంతాలలో గ్రామాలను తిరిగి వర్గీకరించడం ఇదివరకే జరిగిందని, దీని అర్థం ప్రభుత్వం అప్పుడే నిర్ణయాలు తీసుకొనడం జరిగినట్టు కాదా అని శ్రీ లక్ష్మన్న ప్రశ్నించారు.

ఈ విషయంలో తమకు ఎట్టి సమాచారం తెలియదని మంత్రి చెప్పారు.

గతసంవత్సరం రాష్ట్రానికికేటాయింపబడిన 81 వేలటన్నుల అమోనియంసల్ఫేట్ మొత్తంలోను అయిదువేల టన్నులు ఇంకాఅందవలసి వుందని వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి శ్రీ విశ్వేశ్వరరావు ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు.

ప్రస్తుత సంవత్సరానికి కేటాయింపు 52 వేల టన్నులని, గత సంవత్సరం వున్న బకాయి బహుశా వ్యాగన్ల కొరత వల్ల ఏర్పడివుండుందని మంత్రి పేర్కొన్నారు.

గత సంవత్సరం బకాయి, ఈ ఏడాది కేటాయింపులను సాధ్యమైనంత త్వరలో పంపిణీ చేయడానికి అన్ని విధాల ప్రయత్నాలు జరుగుతాయని ఆయన హామీ ఇచ్చారు.

గ్రామాలలో నిరుద్యోగులు

రాష్ట్రంలో ఏర్పాటైన కొమ్మిడి ఉద్యోగ, సమాచార కేంద్రాలను గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగానికి సంబంధించిన సమాచారాన్ని సేకరించ వలసిందిగా ఆదేశించడం జరిగిందని కార్మిక మంత్రి శ్రీ గురుమూర్తి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ వెల్లడించారు.

రెండవ ప్రణాళికా కాలంలో పది కార్మిక సంక్షేమ కేంద్రాలను నెలకొల్పారని ఆయన తెలియజేశారు.

చిత్తూరు జిల్లాలో కార్మిక సంక్షేమ కేంద్రాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన లేదని కార్మిక మంత్రి మరొక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

పంచాయతీలుగా మార్చాలని మున్సిపాలిటీల కోర్కె

మహారాష్ట్రలో

బొంబాయి, జూన్ 26—నూతనంగా ఆమోదింపబడిన, ప్రజాస్వామ్య వికేంద్రీకరణ చట్టంలో గ్రామ పంచాయతీలకు కలిగించిన సదుపాయాలు ఆకర్షణీయంగా వున్న [illegible] ప్రభుత్వం [illegible] పదవికి రా[illegible] శ్రీ రామ ప్రసాద్ బహదూర్ యా[illegible]

నేటి శాసనసభ సమావేశంలో శ్రీ ఎస్. కె. అథాలే అడిగిన ప్రశ్నకు పట్టణ ప్రాంతాల అభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఎమ్.డి. చౌదురీ సమాధానమిస్తూ పై విషయం తెలియజేశారు.

మొజాంబిక్‌లోని భారతీయులు

12 వందల మందికి "క్విట్" ఉత్తరువు

లూరెంకోమార్క్స్(మొజాంబిక్), జూన్ 26-ఇక్కడ నివసిస్తున్న 12 వందల మంది భారతీయులు ఈ ప్రాంతాన్ని విడచి వెళ్ళాలని పోర్చుగీసు అధికారులు ఆదేశించినట్టు నేడిక్కడ తెలియవచ్చింది.

మొజాంబిక్‌ను విడచి వెళ్ళవలసిందిగా అక్కడి భారతీయులకు ఆదేశించారని. నిర్బంధితుల శిబిరాల నుంచి విడుదలయిన మూడు నెలల లోపలే వెళ్ళిపోవాలని కూడా తెలియజేశారని తెలుస్తున్నది.

మొజాంబిక్‌లోని భారతీయుల పిల్లలలో చాలమంది పోర్చుగీసు పౌరులు, వారి తల్లి తండ్రులు కూడా పోర్చుగీసు పౌరసత్వం పొందడానికి ప్రయత్నిస్తున్నారు.

గోవాలోని ప్రాథమిక పాఠశాలలు

పణజీ, జూన్ 26—గోవా, దయ్యూ, డామన్‌లలోని ప్రాథమిక పాఠశాలలకు ఈ నెలనుంచి గ్రాంటు రూపంలో సహాయాన్ని అందజేయాలని గోవా పరిపాలనా వ్యవస్థ నిర్ణయించినట్టు తెలియవచ్చింది.

కాలేజీలలో బోధనాభాషగా ప్రాంతీయ భాష

తృతీయప్రణాళిక ముగిసేనాటికి ఎక్కువ కాలేజీలలో ప్రవేశపెడతారట

న్యూఢిల్లీ, జూన్ 27— తృతీయప్రణాళిక ముగిసేనాటికి దేశంలోని మెజారిటీ యూనివర్సిటీలలో గ్రాడ్యుయేట్ స్థాయి తరగతులలో బోధనాభాషగా ప్రాంతీయభాషలను ప్రవేశపెడతారని తాను ఆశిస్తున్నట్టు కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి నిన్న రాజ్యసభలో చెప్పారు.

ఈ పథకాన్ని త్వరితంగా అమలు జరపడానికి ప్రభుత్వం నిశ్చయించిందని ఆయన అన్నారు.

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ 1960-61వ సంవత్సరం నివేదికపై చర్చకు సమాధానమిస్తూ ఆయన పైవిధంగా చెప్పారు.

ఈ నివేదిక పరిశీలనపై ప్రతిపక్షం ప్రతిపాదించిన సవరణలను సభ త్రోసిపుచ్చింది.

మరికొన్ని ఇంజనీరింగ్ కాలేజీలను ప్రారంభించవలెనని ప్రభుత్వం అభిప్రాయపడడంలేదని ఆయన అన్నారు.

కేంద్ర యూనివర్సిటీలు, మిగిలిన యూనివర్సిటీల అనుబంధ కళాశాలల ఉపాధ్యాయుల వేతనాలలో తారతమ్యాన్ని గురించి మాట్లాడుతూ, ఈ విషయాన్ని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ గుర్తించిందని, ఉపాధ్యాయుల వేతనాలు పెంచవలసిందిగా యూనివర్సిటీగ్రాంట్స్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించిందని ఆయన అన్నారు.

యూనివర్సిటీల, కాలేజీల అధ్యాపకుల వేతనాలను హెచ్చించడానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చేసిన సేవను సభ్యులు ప్రశంసించారు.

విద్యార్థులకు మరింతగా హాస్టల్స్ నిర్మించాలని చాలామంది సభ్యులు సూచించారు.

రాజ్యసభ వాయిదా

న్యూఢిల్లీ, జూన్ 26—రాజ్యసభ నేడు నిరవధికంగా వాయిదా పడింది

ప్రజలు సంఘ విద్రోహ కార్యకలాపాలలో పాల్గొనరాదని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ ఈ నెల 24 వ తేదీన వెల్లూర్‌లో జరిగిన బహిరంగ సభలో ఉద్బోధించారు.

సేవా సహకార సంఘాలకు కేంద్ర ప్రభుత్వం గ్రాంట్లు

వ్యవసాయదారులకు మరింతగా ఋణాల మంజూరు నిమిత్తం అవకాశ కల్పన

న్యూఢిల్లీ, జూన్ 27—

సేవా సహకార సంఘాలకు కేంద్ర సహకార బ్యాంకులకు ఆ క్రితం సంవత్సరం అవి మంజూరుచేసిన అప్పులపై వడ్డీ సరిగా నూటికి మూడు వంతులు, ఒకఫంతు చొప్పున గ్రాంట్లను యివ్వడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది

పంచాయతీ రాజ్యం, సహకార మంత్రిత్వ శాఖ ఈ సందర్భంలో ఒక ప్రకటనచేస్తూ సహకార ఋణాల సంఘం సిఫారసు పై ఈ నిర్ణయం గైకొనబడిందని, అన్ని తరగతుల వ్యవసాయదారులు తమ ఉత్పత్తులను పెంచుకొనడానికి వీలుగా వారికి ఈ బ్యాంకులు అదనపు ఋణాలను ఇచ్చేటట్టు ప్రోత్సహించడమే ప్రతిపత్తి విధానమని వివరించింది.

సహకార వ్యవసాయ సంఘాలకు ఆర్థిక సహాయం చేయడంలో కేంద్ర సహకార బ్యాంకులు అంత ఆసక్తి చూపడంలేదన్న సంగతిని కేంద్ర ప్రభుత్వం గమనించిందని ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

ఈ నిర్ణయం ఫలితంగా కేంద్ర సహకార బ్యాంకులు సహకార వ్యవసాయ సంఘాలకు పెద్దపీటతున్న సహాయం చేయడానికి ముందుకు రాగలవని కేంద్ర ప్రభుత్వం ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు.

ఎవరెస్టు శిఖరారోహణ బృందం

రాష్ట్రపతి విందు

న్యూఢిల్లీ, జూన్ 27— రెండవ భారతీయ ఎవరెస్టు శిఖరారోహణ బృందం నాయకుడు మేజర్ జాన్ డియస్, బృందం సభ్యులను రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ విన్నపాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో విందు జరిగినప్పుడు కలుసు కొన్నారు.

ఈ విందుకు హాజరైన వారిలో భారతీయ పర్వతారోహణ సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్. భేరా, వైస్ అడ్మిరల్ ఓ. ఎస్. సోమన్, ఎయిర్-మార్షల్ ఎ. ఎమ్. ఇంజనీర్, లెఫ్టినెంట్ జనరల్ సర్ హెరాల్డ్ విలియమ్స్‌లు వున్నారు.

ఆ తరువాత అశోక హోటల్‌లో ఈ బృందానికి శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి విందు ఇచ్చారు.

విశాఖపట్నంలో కొనుగోలు ధరల సూచి

హైదరాబాద్, జూన్ 27- విశాఖపట్నం, ఏలూరులలో చిన్న తరగతి ఉద్యోగాలు చేసే వినియోగదార్ల ధరలసూచి 1962 మే నెలలో ఈ క్రింది విధంగా వున్నది:

విశాఖపట్నంలో 1962 ఏప్రిల్ నెలలో వినియోగదారుల ధరల సూచి 474 చూపగా, మే నెలలో ఈ ధరల సూచి 470 చూపింది

ఏలూరు కేంద్రంలో వినియోగదారుల ధరల సూచి 1962 ఏప్రిల్ నెలలో 541 చూపగా, మే నెలలో ధరల సూచి 533 మాత్రం చూపింది.

హైదరాబాద్‌లో కార్మిక వర్గానికి చెందిన వినియోగదారుల ధరల సూచి 1962ఏప్రిల్ నెలలో 210కాగా, మేనెలలో 214చూపింది.

వరంగల్‌లో వినియోగదారుల ధరల సూచి మే నెలలో 234 చూపింది, నిజామాబాద్‌లో మాత్రం వినియోగదారుల ధరల సూచి ఏప్రిల్ నెలలోనలె స్థిరంగా వున్నది.

న్యూయార్క్ కాటన్

న్యూయార్క్, జూన్ 26—

ఓపెనింగ్	...	34.28
క్లోజింగ్	...	34.40

శాంతియుతంగా కటం[illegible] సమస్యా పరిష్కార[illegible]

అవకాశాలు సన్నగిల్లినట్టే నని కాంగో ప్రధాని అదౌలా ప్రకట[illegible]

లియోపాల్డ్‌విల్, జూన్ 26-

కటాంగా వేర్పాటును అంతమొందించడానికి వున్న శాంతియుత మార్గాలన్నీ విఫలమైనట్టే కనిపిస్తున్నదని, ప్రెసిడెంట్ షోంబే తన చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడడం వల్ల సమితి మళ్ళీ కలగజేసుకొని తన బాధ్యతలను నిర్వర్తించాలని కాంగో ప్రధాని సిరిల్ అదౌలా నేడు ప్రకటించారు.

విషయాలన్నింటిపై ఆలోచించుకొనడానికి ఎలిజబెత్‌విల్ వెళ్ళిన ప్రెసిడెంట్ షోంబే, తాను ఎట్టి ఒప్పందాన్ని కుదుర్చుకోలేదని విమానాశ్రయంలో అన్నాడు.

అయితే చివరకు ఒక తుది ఒప్పందం కుదరగలదన్న ఆశాభావాన్ని అతడు వ్యక్తపరిచాడు.

సైనిక, ఆర్థిక, ద్రవ్య, సమాఖ్య సంఘాలు ఏర్పాటు కావాలన్న ఒప్పందాలు తాత్కాలికమైనవి, సంప్రదింపులకు వినియోగపడేవే కాని ఖచ్చితమైనవి కావని షోంబే అన్నాడు

ప్రెసిడెంట్ షోంబే ఎలిజబెత్‌విల్‌కు వెళ్ళిపోయిన కొద్దీ గంటల తరువాత ప్రధాని అదౌలా మాట్లాడుతూ, తాడుతుది ప్రకటనపై ఒప్పందానికి రాలేకపోవడంవల్ల, ఇటీవలలో చర్చల సందర్భంగా కుదిరిన ఒప్పందాల నెరవేర్పును తక్కింతవలసి వస్తున్నదని విమర్శించారు.

అంతకు పూర్వం చర్చలలో కటాంగా సాయుధ బలాలను కేంద్ర ప్రభుత్వం స్వాధీనంలో వుంచడానికి, కొంత కాలం తరువాత కటాంగా కరెన్సీని రద్దు చేయడానికి షోంబే సూత్రప్రాయంగా అంగీకరించాడు.

తమ సంభాషణలు తిరిగి ప్రారంభం కావడానికి తేదీ నిర్ణయంకాకుండానే రద్దుఅయ్యాయని ప్రధాని అదౌలా చెప్పారు.

దాని అర్థం చర్చలు విఫలమైనట్టేనా అని ప్రశ్నించగా, యదార్థ పరిస్థితిని తాను తెలియజేస్తానని, దానినిబట్టి చర్చలు విఫలమయ్యాయో లేదో మీరే నిర్ణయించుకోండని ఆయన బదులు చెప్పారు.

గతరాత్రి కటాంగా స్వాతంత్ర్యం గుర్తించాలని, దాని ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం జేసుకోరాదని కోరినట్టు కాంగో ప్రధాని తెలియజేశారని విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ, చర్చల ఆరంభంలో [illegible] రించిన వైఖరిని ప్రెసిడెంట్ షోంబే [illegible] కున్నాడని విమర్శించారు.

కటాంగా సైన్యంలో వున్న [illegible] అంతటినీ అదే విధంగా వుంచాలని కోరారని, దీని అర్థం కటాంగాలోని కిరాయి సైనికు లందరినీ వుంచ కోరడమేనని ఆయన విమర్శించారు.

లావోస్‌పై చర్చకు జెనీవాసభ ఏర్పా[illegible]

ఇండియాక

ధరవరలు

ఐలియన్ మార్కెట్

విజయవాడ, జూన్ 27—

విజయవాడలో :

బంగారం పాట్లా (10 గ్రాములు)	127-00
.. దూసా	126-75
నవరన్	101-50
వెండి 1 కి॥ గ్రా॥	215-00
.. 10 గ్రా॥	2-20
మద్రాసులో : బంగారం రెడి	128-50
ఫార్వర్డ్	126-50
నవరన్	99-50
వెండి 1 కి 11 గ్రా	218-50
వెండి 10 గ్రా	2-25
కలకత్తాలో : వెండి రెడీ	214-18
వెండి ఫార్వర్డ్	214-15
నవరన్	100-00
బొంబాయిలో : బంగారం రెడి	125-90
ఫార్వర్డ్	123 90
నవరన్	98 00
వెండి రెడి	215-20
ఫార్వర్డ్	215-90

బొంబాయి మార్కెట్

ఆముదం	159 75
వేరుశనగ	211-62
అవిసెగింజలు	40-37
పత్తిగింజలు	105-00

కొబ్బరికాయ ధరలు

విజయవాడలో : కొత్తవి వెయ్యి	174-00
పండువి ..	202-00
అమలాపురంలో : కొత్తవి వెయ్యి	145-00
పండువి ..	175-00
రాజమండ్రిలో	రు. 185-00
పాలకొల్లులో	రు. 185-00

అంబాజీపేట కురిడీకాయ ధరలు

గండేరా (1000 కి)	రు. 275-00
గండేరా చిక్కకాయ	రు. 230-00
గటగటా ..	రు. 264-00

గోతాముల ధరలు

గోతాములు 100 కి : డి.డబ్ల్యు.	139-50
ఫార్వర్డ్ జూన్	118-50
బారవంచులు 10 కి :	118-00

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, జూన్ 27— విజయవాడ వ్యవసాయ మార్కెటింగ్ ఆఫీసరు నేడు అందజేసిన ఉత్పత్తి దారులనుంచి కొను గోలుచేయ బోకుధరలు.

(ఒక క్వింటాల్ : 100 కిలోగ్రాములు, లేక 220— పౌనులు)

ధాన్యం

సంబర్లు : విజయవాడ	44-00
.. కాకినాడ	42-66
అక్కుళ్ళు : విజయవాడ	37-00
.. తాడేపల్లిగూడెం	37-17
.. కాకినాడ	39-47
.. ఆముదాలవలస	36-66
వన్నకృష్ణకాటుకలు : తాడేపల్లిగూడెం	38-82
వన్నాలు : ఆముదాలవలస	37-66
మొలగొలుకులు : నెల్లూరు	45-50

మిల్లు బియ్యం

సన్నాలు : విజయవాడ	62-50
.. ఆముదాలవలస	61-66
అక్కుళ్ళు : విజయవాడ	57-00
.. తాడేపల్లిగూడెం	58-11
.. కాకినాడ	57-60
.. ఆముదాలవలస	57-95
వన్నకృష్ణకాటుకలు : తాడేపల్లిగూడెం	64-36
సంబర్లు : కాకినాడ	72-34
.. చిత్తూరు	72-29
మొలగొలుకులు : నెల్లూరు	73-50

వేరుశనగ

కాయలు : విజయవాడ	58-15
.. నంద్యాల	62-50
.. ఆదోని	66-37
.. విజయనగరం	59-30
పప్పు : విజయవాడ	84 37
.. నంద్యాల	87-50
.. ఆదోని	88-00
.. విజయనగరం	88-48
నూనె : విజయవాడ	180-50
.. నంద్యాల	167-50
.. ఆదోని	175-20
.. విజయనగరం	186 67

బెల్లం

మొదటిరకం, అనకాపల్లి	57-50
మూడవరకం, ..	52-50
మొదటిరకం, చిత్తూరు :	49-63
మూడవరకం, ..	43 50

మిర్చి

మిర్చి దేశవాళి గుంటూరులో :	210-00
.. జి. 2 రకం ..	180-00
.. శర్లరకం ..	215-00
నెయ్యి : గుంటూరులో	570-00

మామిడి పండ్లు

బంగినపల్లి విజయవాడ 1000 కి	175-00
నుంచి	200-00

నిమ్మకాయలు

విజయవాడలో 1000 కి	రు 4-00
నుంచి	10-00

పసుపు

దుగ్గిరాలలో కొమ్ములు	128-00
.. కాన్పూరు	132-00
కడపలో కొమ్ములు	143-00
నుంపలు	122-00

దేశంలో డాక్టర్ల కొరత

నాలుగైదేళ్లలో తీరిపోగలదని రాజమండ్రిలో కేంద్ర ఉపమంత్రి కర్నల్ రాజు వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) రాజమండ్రి, జూన్ 27—

ప్రస్తుతం దేశంలో వున్న డాక్టర్లు, మండల కొరత 4, 5 సంవత్సరాలలో తీరిపోగలదని కేంద్ర ఆరోగ్య శాఖ డిప్యూటీ మంత్రి కర్నల్ డి. ఎస్. రాజు నిన్న ఇక్కడ తన గౌరవార్థం జరిగిన ఒక సభలో వివరించారు.

సుబ్రహ్మణ్య మైదానంలో జరిగిన ఈ సభను పట్టణ యువజన, మండల కాంగ్రెసు సంఘాలు సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. సభకు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. ఎల్ నరసింహారావు అధ్యక్షత వహించారు.

కర్నల్ రాజు తన ప్రసంగంలో మన దేశంలోని 44 కోట్ల జనాభాకు 77 వేల మంది డాక్టర్లు మాత్రమే వున్నారని, వెయ్యి మందికి ఒక డాక్టర్ చొప్పున వుండాలని ఈ కొరత అనతికాలంలో తీరిపోగలదని, అందుకు ప్రభుత్వం ఇతోధిక కృషి చేయగలదని అన్నారు.

ఉత్తర ప్రదేశ్, బొంబాయివంటి పెద్ద రాష్ట్రాలలో ఒక్కొక్కదానిలో అయిదు మాత్రమే మెడికల్ కళాశాలలుండగా ఆంధ్ర ప్రదేశ్‌లో 8 వరకు వున్నాయని డాక్టర్ రాజు వివరించారు.

దేశంలో ప్రస్తుతం వున్న డాక్టర్ల కొరత మండల కొరత 4,5 సంవత్సరాలలో తీరిపోగలదని, అప్పటికి దేశంలో మండల తయారీగూడా విస్తారంగా జరగగలదని ఆయన తెలియజేశారు

భారత, చైనా వివాదాన్ని ప్రస్తావించి, ఏది ఏమైనా ఇండియా చైనానుగాని, చైనా ఇండియానుగాని, ఏమీ చేయజాలదని ఆయన అన్నారు.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పోతరాజు మంత్రికి స్వాగత పత్రాన్ని సమర్పించారు. కార్యదర్శి శ్రీ నాగన్న వందన సమర్పణ చేశారు.

అంతకుముందు రామాటాకీస్‌లో పట్టణ కాంగ్రెసువారు మంత్రి గౌరవార్థం తేనీటి విందు చేశారు. రాత్రికి నవభారతీ గురుకులంలో గురుకులం వ్యవస్థాపకులు మంత్రికి విందుచేశారు.

డాక్టర్ బి.వి.ఎల్.ఎన్.రాజు మాస్కో పయనం

పేదసాదలకు వైద్య సహాయనిధి

నిడదవోలులో ప్రముఖులతో ఒక సంఘం ఏర్పాటు

నిడదవోలు, జూన్ 27—డాక్టరు బి. వి. ఎల్, యన్, రాజు ప్రపంచ నిరాయుధీకరణ శాంతి మహాసభకు అఖిల భారత ప్రతినిధిగా మాస్కో వెళ్ళు సందర్భములో ఇక్కడ ఏర్పాటుచేసిన పీడ్కోలుసభలో డాక్టర్ రాజు ప్రసంగిస్తూ ఈ గ్రామంలో "వైద్యసహాయ నిధి" ఏర్పాటుకు పూనుకోవాలని పుర జనులను కోరారు. ప్రతినిత్యం అనుపత్రికి వచ్చే రోగులలో నూటికి 75 మంది మందులను కొనుక్కోలేని స్థితిలో వుంటారని ఈ నిధి ని అట్టివారికి వుపయోగించవచ్చునని ఆయన చెప్పారు.

ఈ దిగువ వారిని సహాయినిధి సంఘంగా ఏర్పాటు చేశారు.

అధ్యక్షులు : శ్రీ భూపతిరాజు వెంకట్రాజు (పంచాయితీ ప్రెసిడెంటు), ఉపాధ్యక్షులు: శ్రీ వెలిశాల లక్ష్మయ్య, కార్యదర్శి : శ్రీ పెనుమత్స భాస్కరరాజు, కోశాధికారి: శ్రీ పుద్దగిరి సత్యనారాయణ, సభ్యులు : శ్రీయుతులు దాసర్తి తాతారావు, కొత్తపల్లి శ్రీరాములు, ఎన్. వి. ఆర్. ఆంజనేయులు.

వీరవాసరంలో పేద విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలు

వీరవాసరం, జూన్ 27—వీరవాసరంలో కాపు, తెలగ, కుమ్మరి ఇతర వెనుకబడిన తరగతులు, హరిజన పేదవిద్యార్థులకు ఉచితభోజనవసతి సౌకర్యాలు కలుగజేయబడగలవని, మొదటిఫారంనుంచి ఏడవ ఫారంవరకు చదువుకొనువారికి ప్రవేశముండునని, ఈ సౌకర్యం పొందగోరే విద్యార్థులు వెంటనే ధరఖాస్తును శ్రీ పాలా ఆదినారాయణ, కార్యదర్శి, బాపూజీ వెనుకబడిన తరగతుల బాలురహాస్టల్, వీరవాసరం, సర్టిఫికేట్లు గోదావరిబిల్లాను పంపుకోవలసినదిగా యాజమాన్యులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

పదిమాసాలు పయనించిన ఉత్తరం

భీమవరం, జూన్ 27—స్థానిక బట్టల వర్తకులు లోకరికి బొంబాయిలో ఒక బట్టల కంపెనీవారు ఒక ఉత్తరాన్ని క్రిత సంవత్సరం పోస్టుచేయగా అది ఈ మధ్య చేరింది. గత వత్సరం సెప్టెంబర్ ఒకటవతేదీన ఆ కవరును బొంబాయిలో పోస్టు చేశారు, ఎట్టకేలకు ఇక్కడకు ఈ నెల 21 వ తేదీకి చేరింది. ఇంత జాప్యం కావడానికి కారణం మాత్రం తెలియలేదు.

"ప్రతిపంటపై నీటి తీరువను మినహాయించాలి"

కృష్ణాజిల్లా ప్రత్తిఉత్పత్తిదారుల సమావేశంలో విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, జూన్ 27—జూన్ 22వ తేదీన కృష్ణాజిల్లా ప్రత్తి ఉత్పత్తిదారుల సంఘం సర్వసభ్య సమావేశం స్థానిక రహదారి బంగళాలో గుంటూరుజిల్లా ప్రత్తి ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. కె. గాదిరాజు అధ్యక్షతను జరిగింది. సమావేశానికి కృష్ణాజిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ యం. వి. భాస్కరరావు, అసిస్టెంటు కాటన్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (గుంటూరు), అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ కామర్సు, గుడివాడ, మోటూరు బ్లాక్ డెవలెప్‌మెంటు అధికారులు, తదితర వ్యవసాయ శాఖ సిబ్బంది హాజరైనారు.

కృష్ణాజిల్లా ప్రత్తి ఉత్పత్తిదార్ల సంఘం అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. నాగభూషణం గత సంవత్సరం జరిగిన క్యషిని సభ్యులకు వివరిస్తూ ప్రత్తి ఉత్పత్తిదారులను ప్రోత్సహించి, ఉత్పత్తిని వెంపొందించడానికిగాను నిటిపారుదలను విధించకుండా ప్రభుత్వాన్ని కోరాలన్నారు.

గుంటూరు అసిస్టెంటు ప్రత్తి విస్తరణాధికారి శ్రీ మహ్మద్ జైనుల్లాబ్దీన్ మాట్లాడుతూ కత్తిరేలేని మొదటిరకం ప్రత్తి ఉత్పత్తి విధానాలను వివరించారు. ప్రతి ధర ఈ సంవత్సరం ప్రోత్సాహకరంగా వుంటుందని, ఉత్పత్తిదారులకు ఎకరానికి పదిరూపాయలు సబ్సిడీ ఇచ్చే విషయం పరిశీలనలో వున్నదన్నారు.

జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ యం. వి. భాస్కరరావు మాట్లాడుతూ పత్తిచేనులో ప్రత్తిసాగుకు ఆదునుపో నీరుతడి సప్లయి కాగలదని ప్రత్తి ఉత్పత్తిదార్లకు ప్రత్యేకంగా ఎరువులు పగైరాలు కొనుగోలుకు ఆప్పులు కూడ యివ్వబడునని, వ్యవసాయశాఖ సిబ్బందివారికి అన్నివిధాల సహాయపడి, అండదండగా వుంది ప్రోత్సహిస్తారని హామీ ఇచ్చారు.

అసిస్టెంటు డైరెక్టరు ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు శ్రీ కె. వి. నరసింహారావు తమ ప్రసంగంలో, ఈ సంస్థ సభ్యులు తమ స్వంత షేరు కాపిటల్‌తో రిజిస్టరు చేయించుకొన, ఇండస్ట్రియల్ కో-ఆపరేటివ్ అసోసియేషన్ రూపొందించినట్లయితే ప్రభుత్వం సహాయం లభిస్తుందన్నారు.

గుడివాడ కల్చరల్ అసిస్టెంటు శ్రీ పి. సుబ్బారావు అంత్యాభివందనాలతో సభ ముగిసింది

నూతన సంవత్సరానికి శ్రీ చలసాని నాగభూషణం అధ్యక్షులుగను, శ్రీ నేతి సత్యనారాయణ, లింగం వెంకట కృష్ణయ్య, ఇట్లూరి కృష్ణమూర్తి, మిక్కిలినేని పాండురంగవిఠల్, సుంకర వెంకటప్పయ్యగార్లను కార్యనిర్వాహక సభ్యులుగాను ఎన్నుకున్నారు.

నర్సారావుపేటకు శాశ్వత మంచినీటి సరఫరా పథకం

ప్రభుత్వ ఋణాన్ని కోరుతూ మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

నర్సారావుపేట, జూన్ 27—నర్సారావుపేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జూన్ 18వ తేదీన చైర్మన్ శ్రీ యమ్. వి. కె. ఆర్. కె. కొండలరావు అధ్యక్షతన జరిగింది

పట్టణ నీటి సరఫరా శాశ్వత పరిష్కారానికి పబ్లిక్ హెల్త్ అండ్ హౌసింగ్ చీఫ్ ఇంజనీరు తయారుచేసి సమర్పించిన 20 లక్షల 50 వేల రూపాయలు ఖర్చుకాగల పథకాన్ని సమావేశంలో ఆమోదించారు.

ఈ పథకానికి అత్యావశ్యకమైన ప్రభుత్వం ఋణంగా మంజూరు చేయాలని ఆ ఋణాన్ని 40 సాలుసరి వాయిదాలతో తీర్చుటకు వీలుగా మున్సిపల్ కమిషనర్ శ్రీ కె. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు సూచించిన పథకాన్ని ఆమోదిస్తూ, ఈపథకానికి వెంటనే "అడ్మినిస్ట్రేటివ్ శాంక్షను" ఇప్పించవలసినదిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ మరొక తీర్మానంలో కోరారు.

శిల్పం, చిత్రలేఖనాలలో ఉన్నతవిద్య అభ్యసించడానికై ముగ్గురు భారతీయులను ప్రెంచి ప్రభుత్వం స్కాలరు షిప్పులకు ఎన్నిక చేసినట్టు న్యూఢిల్లీ వార్త.

ప్రసిద్ధ పారిశ్రామిక వేత్త శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ (ఎమ్. ఎల్. ఏ)గారి ద్వితీయ పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి అక్కమాంబకు, చిరంజీవి యేనుగుంట రాజుకు మొన్న తణుకులో వైభవోపేతంగా వివాహం జరిగింది

ది హిందూస్తాన్ ఇండియల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్

హైదరాబాద్‌లో 1962 జూన్ 26 వ తేదీ మంగళవారం జరిగిన కంపెనీ 26 వ వార్షిక సర్వసభ్య సమావేశంలో డైరెక్టర్ల బోర్డు చెయిర్మన్ శ్రీ వి. వెంకటరావు, బి. ఎ., బి. ఎల్. గారు ఇచ్చిన ఉపన్యాసం.



మహాశయులారా,

మన సంస్థ 26 వ వార్షిక సర్వసభ్య సమావేశానికి నేనుమిమ్మలనందరినీ ఆహ్వానిస్తున్నాను. కంపెనీ అభివృద్ధి దృష్ట్యా 1961 సంవత్సరం ప్రశస్తత కలిగినదని తెలుసుకొనుట సంతోషింపదగిన విషయము.

వివిధ అకౌంట్లను గురించి పరిశీలన జరిపేముందు, కొన్ని సామాన్య విషయాలను తెలియజేయడం అవసరమని నేను భావిస్తున్నాను.

ఏకీకరణ : సంస్థలను పటిష్టంచేసే ఉద్దేశ్యంతో, కంపెనీల విలీనీకరణను ప్రోత్సహించే విషయమై చాల కాలంనుంచి చర్చ సాగుతున్నది. బ్రిటన్ వంటి అభివృద్ధి చెందిన దేశాలలోకూడా గత సంవత్సరం అంతకు ముందు సంవత్సరంకూడా భీమా రంగంలోని పెద్ద సంస్థల విలీనీకరణ జరిగింది.

ఈ దేశంలో ఈ విషయంలో ఎక్కువ కృషి జరుగలేదు. కాని మనకంపెనీ ఈ విషయంలో ముందంజ వేసినదని తెలుసుకొని మీ రంతా సంతృప్తి చెందుదారు. 1959 సంవత్సరంలో మేము ఆంధ్ర ఇన్సూరెన్స్‌ను మన కంపెనీలో విలీనంచేసుకున్నాము. గత సంవత్సరాంతానికి హైదరాబాద్ యునైటెడ్ కూడా మన కంపెనీలో కలిసిపోయింది. ఈ విలీనీకరణతో హిందుస్తాన్ ఇండియల్ (సహకార రంగం కాకుండా) ఒక్కటే ఆంధ్రప్రదేశ్‌లో స్థాపింపబడిన జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ. ఈవిలీనీకరణ విజయవంతం కావడానికి తగినంత కృషి, కాలహరణం అవసరమైనప్పటికి, ఇది ఆర్థికంగా కంపెనీని బలపరచగలదని, ఆర్థిక వ్యవహారాలలో సహకరించగలదని నేను ఆశిస్తున్నాను.

ఇన్సూరెన్స్ పరిశ్రమ పురోభివృద్ధికి అడ్డంకులుగా వున్న అధికనిర్వహణ వ్యయం, తీవ్రమైన పోటీ తప్పడంలేదని మీకు తెలియజేయడానికి విచారిస్తున్నాను ఈ పరిస్థితిని అదుపులో పెట్టడానికై భారత జనరల్ ఇన్సూరెన్స్ అసోసియేషన్ కార్యనిర్వాహకవర్గం తగు చర్యలు తీసుకొంటున్నది. కాని ఫలితాలు మాత్రం విజయవంతంగా లేవు.

రేట్లలో తగ్గింపు : 1960 సంవత్సరంలో ఫైర్ టారిఫ్ రేట్లు తగ్గించబడ్డాయి. ఫైర్ రేట్లను ఇప్పుడు మరికొంత తగ్గించవలసిందిగా ప్రభుత్వం టారిఫ్ కమిటీని ఒత్తిడి చేసున్నది. దానివల్ల కొద్దిగా లాభాలు ఉండే ఫైర్ డిపార్టుమెంట్‌లోకూడా లాభాలు వుండకపోవచ్చునని భయపడవలసివస్తున్నది.

డైరెక్టర్లు : శ్రీ ఎస్. ఆర్. వై. శివరామప్రసాద్ బహదూర్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మంత్రిగా నియమితులు కావడంతో ఆయన ఈ కంపెనీ డైరెక్టరుపదవికి రాజీనామాచేశారు. శ్రీ ఎస్.ఆర్.వై. శివరామప్రసాద్ బహదూర్ యీ కంపెనీ క్లిష్ట పరిస్థితులలో వున్న సమయంలో 1945 లో కంపెనీ డైరక్టర్ల బోర్డులో చేరారు. ఆయన సహకారంతో మేము సత్వర పురోభివృద్ధి సాధించాము, శ్రీ ఎస్. ఆర్. వై. శివరామ ప్రసాద్ బహదూర్ మంత్రిగా నియమితులైన సందర్భంలో నా తరపున మీ అందరి తరపున ఆయనను అభినందిస్తూ మీ అందరి అనుమతితో కంపెనీకి ఆయన చేసిన చిరస్మరణీయమైన సేవకు షేర్‌హోల్డర్ల ప్రశంసలను నేను ఈ సందర్భంలో ఆయనకు అందజేస్తున్నాను.

చెయిర్మన్ పదవికి శ్రీ ఎస్. ఆర్. వై. శివరామ ప్రసాద్ బహదూర్‌గారు రాజీనామా చేయడంతో ఏర్పడినఖాళీలో డైరెక్టర్ల సన్నుచెయిర్మన్‌గా ఎన్నుకొని గౌరవించారు. బోర్డులోని గౌరవనీయులైన నా సహకారులు నా నుంచి ఆశించే విధంగా, రాజా సాహెబ్ గారు నెలకొల్పిన ఉన్నత సాంప్రదాయాలకు అనుగుణంగా వ్యవహరించడానికి నేను శాయశక్తుల కృషి చేస్తాను.

శ్రీ ఎస్. ఆర్. వై. శివరామప్రసాద్ బహదూర్ స్థానంలో శ్రీ ఎస్. ఆర్. వై. అంకినీడు ప్రసాద్‌గారు డైరెక్టరుగా కో-ఆప్ట్ చేసికొనబడ్డారు

హైదరాబాద్ యునైటెడ్ మన కంపెనీతో విలీనం కావడం దృష్ట్యా, వారితో మనం చేసికొన్న ఒప్పందాల దృష్ట్యా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ ఎం ఎ. అబ్బాసి, ఐ. ఎ. ఎస్. మరియు పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీ ఐ. జె. నాయుడు, ఐ. ఎ. ఎస్. లను మన బోర్డులో నియమించింది. ఈ మహాశయులకు ప్రభుత్వసంస్థ నిర్వహణ, పరిపాలనలో అపారజ్ఞానంకలదు వీరి సేవ మనకు అమూల్యమైనది కాగలదని నా విశ్వాసం. నా తరపున మీ అందరి తరపున, నేనువారికి అఖండ స్వాగతం తెలుపుతున్నాను.

అకౌంట్స్ : మీముందు ఉంచబడిన అకౌంట్ల విషయంలో హైదరాబాద్ యునైటెడ్ విలీనం కావడంవల్ల, మనం తీసికున్న ఆ కంపెనీ ఆస్తులు, అప్పులు, మన బ్యాలన్స్‌షీట్‌లో చేర్చడమైనదనితెలియజేస్తున్నాను.

ఫైర్ డిపార్ట్‌మెంట్ : ఈ సంవత్సరంలో మొత్తం ప్రీమియమ్ ఆదాయం రు 14,01,746 మరియు నికర ప్రీమియమ్ ఆదాయం రు 11, 61,142. నికరంగా చెల్లించిన క్లెయిమ్‌లు లాస్ స్టాండింగ్ మొత్తం రు 3, 92,617. కమిషన్ మరియు మేనేజ్‌మెంట్ ఇతర ఖర్చులు రు 6, 18,924 నికర ప్రీమియమ్ ఆదాయంలో 50% అనగా రు 5, 80,571 రిజర్వు నిధికి కేటాయింపగా అకౌంట్ లో రు 79 094 లాభం చూపింది దీనిని ప్రాఫిట్ అండ్ లాస్ అకౌంట్‌కు బదిలీ చేశారు.

మెరైన్ డిపార్ట్‌మెంట్: మొత్తం ప్రీమియం ఆదాయం రు 71,202. నికర ప్రీమియం ఆదాయం రు 5,652. నికరంగా చెల్లించిన క్లెయిమ్‌ల లాస్ స్టాండింగ్ మొత్తం రు 1,621. నికరమైన కమిషన్, మేనేజ్‌మెంట్ ఖర్చులు మొదలైనవి రు 4,128 (క్లెయిం). నికర ప్రీమియం ఆదాయంలో 100% అనగా రు 5 652 రిజర్వు నిధికి కేటాయింపగా అకౌంట్‌లో రు. 2,778 లాభం చూపబడినది. దీనిని ప్రాఫిట్ అండ్ లాస్ అకౌంట్‌కు బదిలీ చేయడమైనది.

మిసిలేనియస్ డిపార్ట్‌మెంట్ : మొత్తం ప్రీమియం రు, 14,15,101 కాగా నికర ప్రీమియం ఆదాయం రు. 6,35,870. చెల్లించిన నికర క్లెయిమ్‌లు లాస్ స్టాండింగ్ మొత్తం రు. 2,86,655, కమిషన్ మరియు మేనేజ్‌మెంట్ ఇతర ఖర్చులు మున్నగునవి రు. 2,76,536. నికర ప్రీమియం ఆదాయంలో 60% అనగా రు. 3,17,935 రిజర్వు నిధికి కేటాయింపగా అకౌంటు రు 28,650 లాభం చూపింది. దీనిని ప్రాఫిట్ అండ్ లాస్ అకౌంటుకు బదిలీ చేయడమైనది.

ప్రాఫిట్ అండ్ లాస్ అకౌంట్ : ఫైర్ డిపార్ట్‌మెంట్‌నుంచి రు 79,094, మెరైన్ డిపార్ట్‌మెంట్‌నుంచి రు 2,778, మిసిలేనియస్ డిపార్ట్‌మెంట్‌నుంచి రు 28,650 మొత్తం బదిలీచేసిన తరువాత, ఇన్వెస్ట్‌మెంట్‌లపై వచ్చిన వడ్డీ, పైకమ్నులు తీసివేయగా మిగిలిన మొత్తం, ట్రాన్స్‌ఫర్ ఫీజు, మిసిలేనియస్ రిసీట్స్, చెల్లింపబడిన బాడ్ డెట్స్, ఇన్వెస్ట్‌మెంట్ల అమ్మకంపై వచ్చిన నికరలాభం, ఆస్తుల అమ్మకంపై వచ్చిన లాభం మొత్తం 67,193 రూపాయలు క్రెడిట్ చేయగా వచ్చిన మొత్తం రు 1,77,715 ఏ నిధులకు, లేక అకౌంటుకు చెందని మేనేజ్‌మెంట్ ఖర్చులకై రు 17,071, ఇన్వెస్టిమెంట్స్‌పై, డిప్రీసియేషన్‌కు రు 2,882 కేటాయించగా రు 1,57,762 లాభం వచ్చింది.

ప్రాఫిట్ అండ్ లాస్ అప్రోప్రియేషన్ అకౌంట్ : గత సంవత్సరం అకౌంట్ నుంచి తెచ్చినబ్యాలన్స్ రు 678 తో కలిపిన రు 1,57,762 మొత్తంలో తండా మొత్తం రు 500 డెబిట్ చేసి, ఈ సంవత్సరం ఆదాయం వన్నుకై రు 80,000 కేటాయింపగా నికరంగా మిగిలిన మొత్తం రు 77,840.

డివిడెండ్ : వాటాకు రు 1-75 నయాపైసలు డివిడెండ్ (7% టాక్సుబుల్) చెల్లించవలసిందిగా మీ డైరెక్టర్లు సిఫార్సు చేశారు.

"హైదరాబాద్ యునైటెడ్" మరియు మన కంపెనీ చేసికొన్న ఒప్పందాలను అనుసరించి హైదరాబాద్ యునైటెడ్‌కు చెందవాటాదారులు 1961 సంవత్సరం కంపెనీ లాభాలలో వాటాపొందరు.

ఉద్యోగులకు బోనస్ : కేంద్రప్రభుత్వం మంజూరుకు కట్టుబడి డైరెక్టర్లు మొత్తం కంపెనీ సిబ్బందికి వారు తీసుకొంటున్న ఒక మాసం బేసిక్ వేతనాన్ని బోనస్‌గా మంజూరు చేశారు.

ఫైనాన్సెస్ : కంపెనీ ఆర్థిక పరిస్థితి ఈ క్రింది విధముగా నున్నది

చెల్లించని మూల ధనము	రు 14,61,221
రిజర్వుమూలధనం	1,85,293
ఫైర్ ఫండ్	6,13 881
మెరైన్ ఫండ్	11,209
మిసిలేనియస్‌ఫండ్	3,63 700
డివిడెండ్ ఈక్వలైజేషన్ రిజర్వు	10,000
ఇన్వెస్ట్‌మెంట్ రిజర్వు	1,03,081
బాడ్ డెట్స్ రిజర్వు	62,679
స్టాఫ్ గ్రాట్యూటీ రిజర్వు	7,050
ప్రాఫిట్ అండ్ లాస్ అప్రోప్రియేషన్ అకౌంట్ బ్యాలన్స్	77,840
	14,84 733
	14 84.733
మొత్తం రు	28,95,958

కంపెనీ ఆర్థిక పరిస్థితులు పటిష్టంగా వున్నవని, ఇవి పనిచేస్తున్నస్థితి సంతృప్తికరంగా వున్నదని మీరు గమనించగలరు.

మేనేజిమెంట్ : సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది సంపూర్ణ సహకారం లేకుండా ఏ సంస్థ వృద్ధి చెందలేదు. నేడు మనకు కావలసినది, మామూలుగా సర్వీసు చేసేవారుగా కాక, తాము మేనేజ్‌మెంట్‌లో బాధ్యతాయుత భాగస్వాములుగా భావించే నిపుణులైన సిబ్బంది. పనిలో సామర్థ్యకంటే, స్నేహం, నాయకత్వాలు, భావనా పటిమగల సిబ్బందిని మనం కోరతాము. అదృష్ట వశాత్తు మన జనరల్ మేనేజరు శ్రీ ఎస్. రామాచార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆయన సహచరులందరు కార్యదీక్ష ఉత్సాహం కలిగినవారే. వారి సర్వీసులను మనమెంత ప్రశంసిస్తున్నదీ జనరల్ మేనేజ్ కంపెనీలోని అన్ని వర్గాలకు చెందిన సిబ్బందికి తెలుసు కొనాలని నేను కోరుకున్నాను.

ఈ కొద్ది వాక్యాలతో, నివేదికను అకౌంట్సును ఆమోదింపవలసిందిగా నేను ప్రతిపాదిస్తున్నాను.

(ఇది వార్షిక సర్వసభ్య సమావేశం ప్రొసీడింగ్స్ మాత్రంకాదు.)

ఆకాశవాణి

శుక్రవారం, జూన్ 29
(శక 1884 ఆషాఢ 8)

విజయవాడ

357. 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం. 6-35 భక్తి రంజని (హైదరాబాద్ నుంచి రిలే). 7-00 తెలుగులో వార్తలు. 7-15 గాంధీమార్గం, 7-30 హైదరాబాద్ ఎ వలె. 8-00 ఆంగ్లమున వార్తలు. మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం. 1-00 టి. ఆర్. సుబ్రహ్మణ్యం. 1-30 యుగళగీతావళి. 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 గ్రామస్థుల కార్యక్రమం: గ్రామలక్ష్మి - శ్రీలకు: రంగులరాట్నం-పిల్లలకు - భగవద్గీత - హరికథ: బేరి రాజేశ్వరి. 7-00 తెలుగులో వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-30 సంగీతకచేరి (మద్రాసు నుంచి రిలే) 9-00 ఆంగ్లమున వార్తలు. 9-15 సుబ్బర్డ సంగీత్: వాసా కృష్ణమూర్తి: వీణ. 9-30 నాటిక (హైదరాబాద్ నుంచి రిలే). 9.45 టి. ఆర్. సుబ్రహ్మణ్యం. 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్. 6.35 భక్తి రంజని: స్వాతి తిరునాళ్ కీర్తనలు. 7-00 తెలుగులో వార్తలు. 7-15 గాంధీ మార్గం (విజయవాడ నుంచి రిలే). 7-30 వి. ఆర్. భజన. 8-00 ఆంగ్లమున వార్తలు. 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ బహార్. మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుంచి రిలే). 1-30 యశోదాదాయ్: ఖయాల్. 1-50 తెలుగులో వార్తలు. 2-00 హైదరాబాద్ ఎ వలె. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు. 7-00 తెలుగులో వార్తలు. 7-30 కర్ణాటక సంగీత కచేరి (మద్రాస్ నుంచిరిలే). 8-55 పార్లమెంటులో ఈవేళ. 9-00 ఆంగ్లమున వార్తలు. 9-30 నాటకరంగ లక్ష్యం: పూర్వకం - రచన, నిర్వహణ: స్థానం నరసింహారావు. 10-15 యశోదాదాయ్: ఖయాల్. 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ (4,990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె. 8-00 హైదరాబాదీ ఎ వలె. మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె. 1-00 సంగీతమాల. 1-30 హైదరాబాద్ ఎ వలె. 2-00 వి. ఆర్. భజన. సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె. 6-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-00 తెలుగులో వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-30 హైదరాబాద్ ఎ ఎ వలె. 9-00 ఆంగ్లమున వార్తలు. 9-15 నీహారిక: వాద్యచిత్రం. 9-30 హైదరాబాద్ ఎ వలె. 9-45 పర్వతనేని వీరయ్యచౌదరి-

"ఎక్కువ డిపాజిట్లను బ్యాంకులు ఆకర్షించాలి"

ఇది ప్రణాళిక విజయానికి అవసరమని రిజర్వుబ్యాంకి గవర్నర్ ఉద్బోధ

హైదరాబాద్, జూన్ 27—

పబ్లిక్, ప్రైవేటు రంగాలలో పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి మన దేశంలో బ్యాంకింగ్ విధానం ఇతోధికమైన డిపాజిట్లను ఆకర్షించే విధంగా వుండాలని రిజర్వు బ్యాంకి గవర్నర్ శ్రీ పి. సి. భట్టాచార్య నిన్న ఇక్కడ ప్రసంగిస్తూ చెప్పారు.

ఇక్కడి స్టేట్ బ్యాంకి శిక్షణ కళాశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు శ్రీ భట్టాచార్య ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో ప్రసంగిస్తూ, బ్యాంకింగ్ విధానం ద్వారా ఇతోధికమైన డిపాజిట్లను ఆకర్షించడానికి కృషి చేయడంపైనే మన తృతీయ ప్రణాళిక విజయం ఆధారపడి వున్నదని చెప్పారు.

ఐదుగురేళ్లా ఆర్థిక వ్యవస్థలో బ్యాంకులు ముఖ్యమైన పాత్రవహింపగలవని, ఆర్థిక వనరులను సేకరించి, బ్యాంకులలో డబ్బు జమ చేసుకొనవలెననే మన స్తత్వం ప్రజలతో వ్యాపింపచేయడానికి బ్యాంకులు ఉద్యమించాలని ఆయన చెప్పారు.

ప్రైవేట్ రంగానికి బ్యాంకుల ద్వారా రు 800 కోట్లు

వచ్చే రెండు, మూడు సంవత్సరాలలోను ప్రైవేట్ రంగంలోని పరిశ్రమలకు పెట్టుబడుల నిమిత్తం బ్యాంకులు ఏడు నుంచి ఎనిమిది కోట్ల రూపాయల వరకు సమకూర్చవలసి వున్నదని ఆయన తెలియజేశారు.

ప్రభుత్వానికి కూడ బ్యాంకులు ఋణ సౌకర్యాలను కలుగ జేస్తున్నవని, తృతీయ ప్రణాళికకు ఎడ్వాన్సు లోనుల రూపంలో సుమారు నాలుగు కోట్ల రూపాయలను ఇవ్వవలసి వున్నదని, ఆ మేరకు దీని అర్థం తృతీయ ప్రణాళిక కాలంలో మొత్తం 1,800 కోట్ల రూపాయలను సమకూర్చవలసి వున్నదని శ్రీ భట్టాచార్య తెలియజేశారు.

అందుచేత బ్యాంకులలో ఇప్పుడు పెంచవలసిన ఎనిమిదవ శాతం డిపాజిట్లు తృతీయ ప్రణాళిక కావసరాలకు ఏమాత్రం చాలవని అన్నారు.

బ్యాంకింగ్ విధానంలో సంస్థ కార్యకలాపాలు పటిష్టం చేయడానికి తీసుకొన్న చర్యలు, డిపాజిట్ల బీమా సంస్థను ఏర్పాటు చేయడం, డిపాజిట్లను ఆకర్షించడానికి ప్రచారోద్యమం ఏర్పడిందని చెప్పారు.

ప్రారంభోత్సవ సమావేశానికి గవర్నర్ శ్రీ బీమసేనసచార్ అధ్యక్షత వహించారు.

కేంద్ర మంత్రులతో శ్రీ ఠాను పిళ్ళై చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 27— కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టం ఠాను పిళ్ళై నిన్న ఇక్కడ ప్రధాని నెహ్రూను కలుసుకొని చర్చలు జరిపారు.

ప్రధానితో జరిపిన చర్చల గురించి తెలియజేయడానికి శ్రీపిళ్ళై నిరాకరించారు. అయన కేంద్ర మంత్రులు శ్రీటి. ఎల్.నందా, శ్రీటి. టి. కృష్ణమాచారి, శ్రీ సి. సుబ్రహ్మణ్యం గార్లతో కూడా చర్చలు జరిపారు.

శ్రీమతి వైలెట్ ఆల్వా అమెరికా పయనం

న్యూఢిల్లీ, జూన్ 27— రాజ్యసభ డిప్యూటీ చెయిర్మన్ శ్రీమతి వైలెట్ ఆల్వా అమెరికా ప్రభుత్వం ఆహ్వానంపై జూన్ 30వ తేదీన బొంబాయి నుంచి ఎయిర్ ఇండియా విమానంలో బయలు దేరి న్యూయార్క్ వెడుతున్నారు.

ఆమె న్యూయార్క్ నుంచి మెక్సికో వెళ్ళి అక్కడ జరిగే అంతర్జాతీయ సమాఖ్య వార్షిక సభలో పాల్గొంటారు. తర్వాత ఆమె అమెరికాలో నాలుగు వారాలపాటు పర్యటన జరుపుతారు.

కాశ్మీర్‌లో రాజేన్‌బాబు విశ్రాంతి

వార్తలను ఖండిస్తూ సదాఖత్ ఆశ్రమం ప్రకటన

పాట్నా, జూన్ 27—డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆరోగ్య పరిస్థితి సక్రమంగా లేకపోవడంచేత, కాశ్మీర్‌లో విశ్రాంతి తీసుకొనవలసిందిగా ఆయనకు సలహా ఇచ్చినట్టు కొన్నిపత్రికలలో వచ్చిన వార్తలు సరి అయినవి కావని సదాఖత్ ఆశ్రమ వర్గాలవారు నేడిక్కడ ఖండించారు.

ఆశ్రమం ప్రతినిధి పి.టి.ఐ. విలేకరితో మాట్లాడుతూ డాక్టర్ ప్రసాద్‌ను కాశ్మీరు తీసుకొని వెళ్ళే ప్రతిపాదన మేదీలేదని చెప్పారు.

బందిపోటు దొంగలు

కాన్పూర్ జిల్లాలో పోయిన అయిదు నెలలలో 120 మంది అరెస్టు

కాన్పూర్, జూన్ 27— ఈ సంవత్సరం మొదటి అయిదు మాసాలలో కాన్పూర్ జిల్లాలో 120 మంది బందిపోటు దొంగలను అరెస్టుచేసినట్టు సీనియర్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీజె. ఎం. జైన్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఇంతవరకు ఎన్నడూ కాన్పూర్ పోలీసులు ఇంతమంది బందిపోటు దొంగలను పట్టుకొనడం జరగలేదని ఆయన అన్నారు.

శ్రీ జైన్ నిన్న ఇక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూఇక బందిపోటు దొంగల ముఠాలోనున్న యూనివర్సిటీ డిగ్రీలు పొందిన అయిదుగురు వ్యక్తులను కూడా పోలీసులు అరెస్టు చేశారని చెప్పారు.

ఈ అరెస్టులవల్ల జిల్లాలో బందిపోటు దొంగలబెడద కొంతవరకు తగ్గగలదని భావింపబడుతున్నట్టు ఆయన తెలియజేశారు. అరెస్టు చేయబడిన ఈ బందిపోటు దొంగల నుంచి లైసెన్సులేని 48 ఆయుధాలు, 41 వేలరూపాయల ఆస్తి స్వాధీనం చేసుకొనబడిందని శ్రీ జైన్ చెప్పారు.

శ్రీమతి సదాలక్ష్మి మంగళగిరి రాక

మంత్రిణిచే నృసింహస్వామి ఆలయం సందర్శన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంగళగిరి, జూన్ 27—హిందూ దేవాదాయ, ధర్మాదాయ శాఖామంత్రిణి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి జూన్ 24వ తేదీన మంగళగిరి క్షేత్రాన్ని దర్శించడానికివచ్చారు. దేవాలయ ధర్మకర్తలు దేవాలయ మర్యాదలతో స్వాగతమిచ్చి ఆమెను శ్రీ లక్ష్మీ నృసింహ స్వామివారి ఆలయంలోనికి తీసుకొని వెళ్లారు. ఆలయంలో మంత్రిణీపూజలు చేయించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దేవాలయం వారు మంత్రిణికి సూతన ఖాదీ చీరను బహూకరించారు.

మంత్రిణిగారి రాక చాలామంది పురజనులకు తెలియకపోవడంవల్ల ప్రజలు చాలా అసంతృప్తి చెందారు.



కొన్ని నెలలుగా అస్వస్థులుగావున్న విజయనగరం మహారాజకుమార్ డాక్టర్ విజయా లోకసభ బడ్జెటు సమావేశం ఆఖరి రోజున త్రోపుడు బండిలో సభకు హాజరౌతున్న దృశ్యం

క్రీడాభిరామం

ఆసియా టెన్నిస్ చాంపియన్ షిప్ పోటీలు

ప్రతి ఏటా ఇండియాలో జరపడానికి అఖిల భారత క్రీడా సంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 27- ఆసియా టెన్నిస్ చాంపియన్ షిప్ పోటీలు ప్రతి ఏడాది ఇండియాలోనే జరపవలెనన్న ఆలిండియా లాన్ టెన్నిస్ అసోసియేషన్ వారి సూచనను అఖిల భారత క్రీడా సంఘం మొన్న ఆమోదించింది.

భారత క్రీడాసంఘం సభ్యుడు శ్రీ జైపాల్ సింగ్ మొన్న ఇక్కడ ఒక పత్రికా గోష్ఠితో ప్రసంగిస్తూ ఆసియా టెన్నిస్ చాంపియన్ షిప్ పోటీలు ఇండియాలో జరప వలసిందిగా పెక్కు దేశాలు కోరినవని వెల్లడించారు.

అఖిల భారత క్రీడా కారుల మహాసభను వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చి మాసాలలో బెంగుళూరులో జరపాలని క్రీడా సంఘం నిశ్చయించినట్టు ఆయన తెలియజేశారు

ఆ మహాసభను గురించిన వివరాలను పరిశీలించడానికి క్రీడా సంఘం ఈ క్రింది సభ్యులతో ఒక ఉపసంఘాన్ని నియమించింది. పాటియాలా మహారాజా, శ్రీమతి రాజకుమారి అమృతకౌర్, శ్రీ ప్రేమకుపాల్, శ్రీ ప్రేమభాటియా వీరు 'అర్జున్ బహుమతులను' గురించి ప్రభుత్వానికి సలహాలిస్తారు.

ఈ ఏడాదిలో రష్యాకు ఫుట్‌బాల్, టెన్నిస్ జట్టులను పంపడానికి క్రీడా సంఘం నిర్ణయించింది.

హాంకాంగ్‌లో జరుగనున్న ఓలంపిక్ చాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనడానికి భారత బ్యాట్‌మింటన్ అసోసియేషన్‌కు గ్రాంటు మంజూరు చేయడానికి, నిజయవాడలో స్టేడియం నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ క్రీడా సంఘం సహాయం చేయవలెనని అఖిల భారత క్రీడా సంఘం నిర్ణయించింది.

అలాన్-కెండాల్‌పై జైదీప్ ముఖర్జీ విజయం

వింబుల్డన్ టెన్నిస్ పోటీలలో మొదట రెండు ఫలితాలు

లండన్, జూన్ 27—వింబుల్డన్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలలో భారత ఆటగాడు జైదీప్ ముఖర్జీ నిన్న ఆస్ట్రేలియా ఆటగాడు అలాన్ కెండాల్‌ను 6-0, 6-3, 6-1 పాయింట్ల తేడాలో ఓడించాడు.

జైదీప్ ముఖర్జీ, కెండాల్‌ను 45 నిముషాలలో సునాయాసంగా ఓడించాడు.

అక్తార్ ఆల్ ఓటమి

భారత ఆటగాడు అక్తార్ అలీని ఫిన్లాండ్‌కు చెందిన నిస్సోనెన్ 3-6, 4-6, 6-4, 6-0, 6-2 పాయింట్ల తేడాతో ఓడించాడు,

శ్రీల సింగిల్స్‌పోటీలో ఆస్ట్రేలియాకు చెందిన ఆగ్రశ్రేణి చాంపియన్ మార్గరెట్ స్మిట్‌ను అమెరికాకు చెందిన బిల్లీజీన్‌మాఫిట్ 1-6, 6-3, 7-5 పాయింట్ల తేడాతో ఓడించి ప్రేక్షకులను దిగ్భ్రాంతులను చేసింది.

మార్గరెట్‌స్మిట్ ఈ పోటీలలో మొదటి రౌండులోనే ఓడిపోతుందని ఎవ్వరూ భావించలేదు. కుమారి మాఫిట్ అమెరికాలో తృతీయ శ్రేణికి చెందినది.

పురుషుల సింగిల్స్‌లో మొదటి రౌండ్‌లో మరికొన్ని ఫలితాలు.

బ్రిటన్‌కు చెందిన డబ్లియు.ఎ. వైట్, అర్జెంటీనాకు చెందిన ఇ. పొరియా కోని 6-3, 17-15, 6-1 పాయింట్ల తేడాతోను ఇటలీకి చెందిన వి. సిర్లా, యుగోస్లావియాకు చెందిన వి. జోవానోవిస్‌ను 10-8, 5-7, 2-6, 7-5, 6-4 పాయింట్ల తేడాతో ఓడించారు.

ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాద్, జూన్ 27—హోంశాఖలో తాత్కాలిక సూపరింటెండెంట్‌గా నియమించిన శ్రీ కె. వి. రమణారావు పదవీ కాలాన్ని వచ్చే ఆగస్టు నెలాఖరువరకు పెంచారు

నస్పెన్షన్‌లో ఉన్న ఇంగ్లీషు లెక్చరరు శ్రీ టి. రంగారావును అనంతపురం ప్రభుత్వ ఆర్ట్సుకళాశాలలో ఇంగ్లీషు లెక్చరరుగా నియమించారు.

అనంతపురం ప్రభుత్వ ఆర్ట్సుకాలేజీలో ఇంగ్లీషు లెక్చరరు శ్రీ ఎస్. సాంబశివరావును నెల్లూరులోని ప్రభుత్వ ట్రైనింగు కళాశాలకు బదిలీచేశారు.

నెల్లూరులోని ప్రభుత్వట్రైనింగు కళాశాలలో ఇంగ్లీషు లెక్చరరు శ్రీ వి. సైదుల్లు ఆదోనిలో జిల్లావిద్యాశాఖ అధికారిగా నియమించారు.

ఖమ్మంలోని అఫిసిమేటింగు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎస్. రాధాకృష్ణమూర్తిని గుంటూరు పోలీసు సూపరింటెండెంట్ వర్సనల్ అసిస్టెంట్‌గా వేశారు.

ఆమ్మలమడుగు సబ్. డివిజన్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్‌గా నియమించిన శ్రీ బి. శ్రీకాంతరెడ్డికి ఒక నెల రోజుల పాటు సెలవు మంజూరు చేశారు.

నిర్మల్ సబ్-డివిజనల్ పారెస్టు ఆఫీసరు శ్రీ మొహిద్ అబ్దుల్‌హఫీజ్‌ను భద్రాచలం అడవులపై అసిస్టెంట్ కన్సర్వేటర్‌గా నియమించారు.

ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. ఎల్. కిషన్‌ను హైదరాబాద్, తెలంగాణా ప్రాంతంలో కన్‌స్ట్రక్షన్ శాఖలో సూపరింటెండింగు ఇంజనీరుగా నియమించారు.

అనకాపలి సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు. శ్రీ జి. సి. వి. శివరావును తుని లోని తాండవ సహకార వ్యవసాయం, పరిశ్రమల సంఘం డిప్యూటీ రిజిస్ట్రార్, అండ్ జనరల్ సేనేజరుగా నియమించారు.

విశాఖపట్నం సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు అవ్వకాపల్లి డిప్యూటీ రిజిస్ట్రారు బాధ్యతలను కూడా ప్రత్యేకంగా నిర్వహిస్తారు.

అనిపాబాద్‌లోని జిల్లా ప్రత్యేకసాంఘిక సంక్షేమ అధికారి శ్రీ జి. వి. కృష్ణారావుకు 11 రోజులపాటు సెలవు మంజూరు చేశారు.

శ్రీ షహీద్ అహ్మద్ సెలవు నుంచి తిరిగి రాగానే సూర్యాపేట మునిసిపాలిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా నియమించారు.

సూర్యాపేట మునిసిపాలిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ సి. కృష్ణస్వామిని హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లో అసిస్టెంట్ లైసెన్సు ఆఫీసరుగా నియమించారు.

హైదరాబాద్ కార్పొరేషన్ అసిస్టెంట్ లైసెన్సు ఆఫీసరు శ్రీ కె. పుల్లారెడ్డిని మహబూబ్‌నగరం మునిసిపాలిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా వేశారు

భారత అధ్యక్షుడు ఈ క్రింది ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ సర్వీస్ ఆఫీసర్లను ఐ. ఎ. ఎస్ లో నియమించారు.

శ్రీయుతులు టి. ఎస్. కపూర్, అల్లా యార్‌ఖాన్, కాజా మహబూబ్‌హుస్సేన్, ఎమ్. ఎం. హుస్సేన్‌లు.

హైదరాబాద్‌లోని డైరీ కంబైన్ స్టాక్ పారమ్స్ స్పెషల్ ఆఫీసరు శ్రీ ఎం. కామేశ్వరరావును వైజాగ్‌లోని ప్రభుత్వం డైరీ ఫారం సూపరింటెండెంట్‌గా నియమించారు.

నెల్లూరు సబ్-జైలు స్పెషల్ సూపరింటెండెంట్ శ్రీ. సి. బి. కపాడియా నాగార్జున సాగరు క్యాంపు జైలు సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు.

వరంగల్లు సెంట్రలు జైలు సూపరింటెండెంట్ శ్రీ గురుప్రతాప్‌ను రాజమండ్రి సెంట్రల్ జైలుకు బదిలీ చేశారు.

రాజమండ్రి జైలు సూపరింటెండెంట్ శ్రీ ఎ. భక్తవత్సలుని వరంగల్లు సెంట్రలు జైలుకు బదిలీ చేశారు.

ఎగుమతుల అభివృద్ధి

విదేశ మారకద్రవ్యం సంపాదనకు అవసరమని కేంద్ర మంత్రిణి వివరణ

ఇండోర్, జూన్ 27 — తృతీయ ప్రణాళికా కాలంలో పరిశ్రమలకు అవసరమైన విదేశ మారక ద్రవ్యం లభించడమనేది లోటు పరిశ్రమలవంటివి కొంత దెబ్బతినగలవని కేంద్ర ఆర్థిక శాఖ ఉపమంత్రిణి శ్రీమతి తారకేశ్వరి సిన్హా నిన్న ఇక్కడ మాట్లాడుతూ చెప్పారు.

నిన్న ఇక్కడి జరిగిన అభ్యాసమండలి అనే సారస్వత సంస్థ ఏర్పాటుచేసిన సమావేశంలో శ్రీమతి సిన్హా ప్రసంగిస్తూ. ఉత్పత్తులను, ఎగుమతులను పెంపొందించడం ద్వారా సాధ్యమైనంతవరకు ఎక్కువ విదేశ మారకద్రవ్యం సంపాదించడానికి లోప్పిడ వలసిందిగా పారిశ్రామికవేత్తలను కోరారు

పరిశ్రమదారులలో తాము కొత్తగా స్థాపించిన పరిశ్రమలద్వారా అధిక లాభాలను త్వరలో సంపాదించాలనే ధోరణి ప్రబలిపోతున్నదని, ఈధోరణిని అరికట్టని పక్షంలో దీర్ఘకాలంలో మన దేశ పారిశ్రామిక అభివృద్ధి కుంటువడడానికి కారణం కాగలదని ఆమె హెచ్చరించారు.

రవాణా విషయంలో నే డున్న క్లిష్టపరిస్థితిని శ్రీమతి సిన్హా ప్రస్తావించి, దేశ పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన అనేక ముడి సరకుల రవాణాకై, జలమార్గాలను, కోస్తా నౌకా వాణిజ్యాన్ని తన శాయశక్తుల అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషిచేస్తున్నదని చెప్పారు.

న్యూస్ ప్రింట్ సరఫరాలో కోత

విధించరాదని భారత ప్రాచ్య వార్తా పత్రికా సంఘం విజ్ఞప్తి

బెంగుళూరు, జూన్, 27 — న్యూస్ ప్రింట్ సరఫరాలో కోత విధించడంవల్ల వార్తా పత్రికల పురోభివృద్ధికి తీవ్ర విఘాతం కలుగుతుందని, అందువల్ల న్యూస్‌ప్రింట్ సరఫరాలో కోత విధించనున్న ఉద్దేశ్యాన్ని ప్రభుత్వం మార్చుకోవాలని భారత ప్రాచ్య వార్తాపత్రికల సంఘం నిన్న తీర్మానం చేసింది

ఈ సంఘం వార్షిక సమావేశం నిన్న ఇక్కడ జరిగింది. లోగడకంటె ఎక్కువగా నేపాల్ న్యూస్‌ప్రింట్ వాడడానికి ఈ సంఘం నిశ్చయించిందని, ఈ సమావేశంలో ప్రభుత్వానికి తెలియజేశారు

న్యూస్‌ప్రింట్ దిగుమతి లైసెన్సుల పంపిణీ విషయంలో 1961 డిసెంబర్ 31 నాటికి పరకు అవలంబించిన విధానాన్నే తిరిగి ప్రవేశపెట్టాలని ఈ సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

న్యూస్‌ప్రింట్ ఇతరవస్తువుల దిగుమతుల విషయంలో సవరించిన విధానాలను అమలు జరిపేముందు ఈ సంఘం ప్రతినిధులతో ప్రభుత్వం సంప్రదించాలని కోరుతూ ఈ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు.

ఈ సంఘం అధ్యక్షుడుగా శ్రీ ఆర్. ఆర్. దివాకర్, డిప్యూటీ అధ్యక్షుడుగా శ్రీ అశోక్ సర్కార్, ఉపాధ్యక్షుడుగా శ్రీ కె. యం. చెరియన్, కోశాధికారిగా శ్రీ జె. ఎం. దిసౌజా ఎన్నికయ్యారు.

"ఇక సహకారోద్యమం జీవిత విధానం కావాలి"

దేశ ఆర్థిక వ్యవస్థలో కేవలం భాగంగానే దాన్ని చూడరాదని మంత్రి శ్రీ డే హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 27—

సహకారోద్యమం ఇక దేశ ఆర్థిక వ్యవస్థలో ఒక భాగంగా వుండడానికి మారుగా ఒక జీవిత విధానంగా దేశ పరివ్యాప్తం కావాలని కేంద్ర సమాజాభివృద్ధి, సహకార శాఖల మంత్రి శ్రీ ఎస్. కె. డే నిన్న ఇక్కడ అన్నారు.

నేషనల్ కో-ఆపరేటివ్ యూనియన్ ఆఫ్ ఇండియాకు చెందిన సహకార శిక్షణ సంఘం ప్రథమ సమావేశానికి ఆయన నిన్న ప్రారంభోత్సవంచేస్తూ, స్వాతంత్ర్యానంతరం ఇండియాలోని ప్రజాస్వామ్య విస్తరణ చరిత్రలో నిన్న మరొక చిరస్మరణీయమైన దినమని, మూడేళ్ళక్రితం ప్రధాని నెహ్రూ గాంధిజీ జయంతినాడు పంచాయతీ రాజ్య పథకానికి ప్రారంభోత్సవం చేసిన రోజు మొదటి చిరస్మరణీయమైన దినమని అభివర్ణించారు.

సహకార శిక్షణ సంఘం స్థాపనతో సహకార కార్యకర్తలను రూపొందించే బాధ్యత పూర్తిగా ప్రజా సంస్థకే అప్పగించినట్టు అయిందని శ్రీ డే పేర్కొన్నారు.

ఈ శిక్షణ బాధ్యత ఇంతవరకు ప్రభుత్వం తన చేతిలోనే పెట్టుకున్నదని, ఇందువల్ల ప్రజల సామర్థ్యాన్ని గుర్తించడంలో అసాధారణమైన విలంబన జరిగిందని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వ, ప్రయివేటు రంగాల మధ్య బలీయమైన శక్తిగా రూపొందడానికి వీలుగా సహకారోద్యమాన్ని పునరుజ్జీవింప జేయాలని ఆయన ఉద్బోధించారు.

ఈ సహకార శిక్షణ సంఘానికి అధికారులు ఆన్ విధాల తోడ్పడగలరని ఆయన హామీ నిస్తూ, ఇది స్వపరిపాలనాధికారంతో నడవడంలో నేషనల్ కో-ఆపరేటివ్ యూనియన్‌కూడా సహకరించగలదని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు.

రాయచూరు జిల్లాలో బంగారు గనులు

స్వాధీనం చేసికొనడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం

బెంగుళూరు, జూన్ 27 రాయచూరు జిల్లా హత్తి బంగారు గనులను కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోడానికి నిశ్చయించిందని నేడిక్కడికి తెలియ వచ్చింది.

ప్రస్తుతం ఈ గనులలో అధికభాగం షేర్లు మైసూరు ప్రభుత్వానివి. మిగిలినవి లండన్‌కు చెందిన శ్రీ యుతులు జాన్ టైలర్ అండ్ సన్ వారివి ఇటీవల రాష్ట్రాల పునర్నిర్మాణం జరిగినపుడు హైదరాబాదు ప్రభుత్వం షేర్లు మైసూరుకు ఇచ్చివేయడం జరిగింది.

కంపెనీ న్యాయసూత్రాల ననుసరించి కొన్ని లాంఛనాల ప్రకారం కేంద్రం ఈ గనులను స్వాధీనం చేసుకోవడానికి కొంత జాప్యం జరుగ వచ్చునని కూడా తెలుస్తున్నది.

కోలారు బంగారు గనులను స్వాధీనం చేసుకునే విషయమై కూడా కేంద్ర ప్రభుత్వం మొన్ననే మైసూరు రాష్ట్ర ప్రతినిధులతో ఇక్కట ప్రాథమిక చర్చలను జరిపింది.

సముద్రంలో తప్పిపోయిన వందమంది జాలర్లు

తిరువేంద్రంవద్ద దుస్సంఘటన

తిరువనంతపురం, జూన్ 27 — ఇక్కడకు సుమారు పన్నెండు మైళ్ళ దక్షిణంగా వున్న విజింజామ్ రేవు నుంచి మొన్న 25 వ తేదీ సాయంత్రం సముద్రంలోకి ప్రయాణమై వెళ్ళిన వందమంది జాలరులలో 27 మంది జాడ నిన్న రాత్రి పది గంటల వరకు తెలియలేదని పోలీసుశాఖ వారు అందజేసిన తాజా వార్తల ద్వారా తెలియవచ్చింది

ఎనిమిది మంది జాలరులు మాత్రమే తిరిగి రావలసి వున్నదని అనధికార వార్తలు తెలుపుతున్నవి.

జాలరులలో చాల మంది ఇప్పటికి తీరంలోని అనేక ప్రదేశాలకు ఈదుకొని వచ్చారని, మరి కొందరు పడవల ద్వారా ఒడ్డు చేరారని తెలుస్తున్నది.

భారతీయ నౌకాదళానికి చెందిన ఐ. ఎన్. ఎస్ బియాస్ అనే నౌక, శక్తి వంతమైన సెర్చిలైట్లతో కొచ్చిన్ రేవు నుంచి వెళ్ళింది. ఈ నౌక తప్పిపోయిన జాలరుల కొరకు విజింజామ్ తీరానికి ఉత్తర దక్షిణ ప్రాంతాలలో గాలిస్తున్నది.

సముద్రంలోనికి వెళ్ళి తప్పిపోయిన వందమంది జాలరులలోను ముప్పైమంది నిన్న ఉదయానికి తిరిగి ఒడ్డుచేరుకొన్నట్టు ఇక్కడి ప్రభుత్వ ప్రధాన కార్యాలయం అందజేసిన తాజా వార్తలు తెలుపు తున్నవి.

నిన్న ఉదయానికి ఒడ్డుకు చేరుకొనని ఇరవై ఏడు మంది జాలరులలో, పదిహేడుమంది తమ పడవలతోసహా తిరువనంతపురం, కన్యాకుమారి రేవులకు సమీపంలో నిన్నరాత్రి ఒడ్డుకు చేరినట్టు నేడిక్కడ తెలియవచ్చింది.

కన్యాకుమారి జిల్లాలోని వలవనకోడ్ రేవుకు ఒక జాలరిదేహం కొట్టుకొని వచ్చినట్టు ఇక్కడి పోలీసుశాఖ ప్రధాన కార్యాలయానికి చేరిన సమాచారంద్వారా తెలియవచ్చింది.

ఇంకను తొమ్మిదిమంది జాలరుల జాడ తెలియలేదు. నేటి ఉదయంకూడ ఐ. ఎన్. ఎస్. బియాస్ జాలరుల కొరకు సముద్ర తీరం వెంబడి గాలించి ఎవ్వరిని కనుగొనలేదని, అందుచేత తిరిగి కొచ్చిన్ రేవుకు బయలు దేరిందని పోలీసుశాఖ తెలియజేసింది.

మిడతల దండు నిర్మూలనపై పరిశోధన

సమితి సంస్థతో ఇండియా ప్రభుత్వం ఒప్పందం

న్యూఢిల్లీ, జూన్ 26—ఇరోపాకి స్తాన్ సరిహద్దు ప్రాంతంలో మిడతలదండు నివారణపై ప్రయోగాత్మక పరిశోధన జరిపే ఒక కార్యక్రమంపై ఇండియా ప్రభుత్వానికి సమితి ఆహార, వ్యవసాయ సంస్థకు మధ్య నేడొక ఒప్పందం కుదిరింది.

ఈ కార్యక్రమాన్ని ఈ సంవత్సరం జులైనుంచి అక్టోబర్ వరకు అమలు జరుపుతారు.

ఒప్పందంపై ఇండియా ప్రభుత్వం తరపున ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ సహాయ కార్యదర్శి శ్రీ మల్లిక్, సమితి సంస్థ తరపున ఉప ప్రాంతీయ ప్రతినిధి శ్రీ ఆర్సినె షహదాజ్‌లు సంతకాలు చేశారు

మిడతలదండును నిర్మూలించడానికి అత్యంత పటిష్టమైన, చౌకమార్గాలను కనుగొనడానికి ఈ పథకంలో అవకాశం వున్నట్టు తెలుస్తున్నది.

సమితి సంస్థనిపుణులు ఇండియా, పాకిస్తాన్‌లలో పనిచేస్తారు. ఆ సంస్థ ఈ పరిశోధనా బృందానికి 75 వేల టీటర్ క్రిమి సంహారిణి మందు వాటిని వెదజల్లే రెండు విమానాలను సరఫరాచేస్తుంది.

ఇండియా ప్రభుత్వం పరిశోధనల పలితాలను తెలుసుకొనడానికి విమానాన్ని, రేడియో పరికరాలు, జీపులు, ట్రక్కులు మున్నగు సదుపాయాలను సమకూర్చుతుంది.

రైలుతో ట్రక్కు ఢీకొనగా ముగ్గురికి గాయాలు

బొంబాయి, జూన్ 27— నిన్న రాత్రి తుగ్లకాబాద్, ఫరీదాబాద్ స్టేషన్ల మధ్య లెవిల్ క్రాసింగ్‌వద్ద బొంబాయి వెడుతున్న పఠాన్‌కోట ఎక్స్‌ప్రెస్ రైలును ఒక ట్రక్కు ఢీకొనడంవల్ల ముగ్గురు గాయపడినట్టు ఇక్కడి మధ్యరైల్వే కేంద్ర కార్యాలయం వారు విడుదలచేసిన పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

ఈ సంఘటనవల్ల ఎక్స్‌ప్రెస్ ఇంజను పట్టా తప్పింది. గాయపడ్డవారిని ఫరీదాబాద్ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళారు.

ఒక చిన్న ఇంజను సహాయంతో ఎక్స్‌ప్రెస్‌ను తుగ్లకాబాద్ తీసుకొనివచ్చారు ప్రమాదం కారణాలపై దర్యాప్తు జరుగుతుందని ఆ ప్రకటనలో వివరించారు.

శ్రీ బ్రిజ్‌లాల్ బియానా

ఇండోర్, జూన్ 27— 1959లో కాంగ్రెస్‌నుంచి వైదొలగిన నాగ విదర్భ ఆందోళన సమితి మాజీనాయకుడు శ్రీబ్రిజ్‌లాల్‌బియానా నిన్న తిరిగి కాంగ్రెస్ సంస్థలో ప్రవేశించినట్టు ప్రకటించారు.

1920 నుంచి కాంగ్రెసు సంస్థలోవున్న శ్రీ బియానా 1959లో వెనుకటి బొంబాయి అసెంబ్లీ సభ్యత్వానికిగూడా రాజీనామాచేసి, నాగ విదర్భ ఆందోళన సమితిలో చేరారు.

ఇటీవల జరిగిన జనరల్ ఎన్నికలలో ప్రత్యేక విదర్భ రాష్ట్ర నిర్మాణం వాంఛకు వ్యతిరేకంగా ఆ ప్రాంతం ప్రజలు తాను అభిమతాన్ని వ్యక్తపరచిన తర్వాత శ్రీబియానా నాగ విదర్భ ఆందోళన సమితి నుంచి కూడా రాజీనామా చేశారు.

మైసూరు ప్రదేశ్ పంచాయతీ రాజ్య పరిషత్తు మూడు రోజుల మహాసభకు జులై 15 వ తేదీన ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం చేస్తారని బెంగుళూరు వార్త.

స్థానం నరసింహారావు షష్టిపూర్తి ఉత్సవం

హైదరాబాద్‌లో జరపడానికి సన్నాహాలు

హైదరాబాదు, జూన్ 27-'పద్మశ్రీ' స్థానం నరసింహారావు షష్టిపూర్తి మహోత్సవాన్ని జరపడానికై చేయవలసిన ఏర్పాట్లను గురించి చర్చించడానికై డాక్టర్ వి. వి. రమణయ్య అధ్యక్షతన ఇక్కడి శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో ఈ నెల 24 వ తేదీన కళాపోషకుల సమావేశం జరిగింది.

సెప్టెంబర్ 22, 23 తేదీలలో 'పద్మశ్రీ' స్థానం నరసింహారావు షష్టిపూర్తి ఉత్సవాన్ని జరపాలని ఈ సమావేశంలో తీర్మానించారు. పద్మశ్రీ స్థానం నరసింహారావు పేర "రిహార్సల్ హాల్" ఒకటి నిర్మించడానికై లక్ష రూపాయల మేరకు నిధులను సేకరించాలని కూడా ఈ సమావేశంలో తీర్మానించారు.

ఈ కార్యక్రమాల నిర్వహణకై కార్యవర్గాన్ని ఈ సందర్భంలో ఎన్నుకున్నారు. 'పద్మశ్రీ' స్థానం నరసింహారావు జీవిత చరిత్రను రాయవలసిందిగా శ్రీ మల్లాది వెంకట కృష్ణ శర్మను సమావేశంలో కోరారు. శ్రీస్థానం నరసింహారావు షష్టిపూర్తి ఉత్సవాల ఏర్పాట్లు చేయడానికై ఒక ఆహ్వాన సంఘం ఏర్పాటయింది.

రైల్వేవాణిజ్యం పెంచుతున్నందుకు నిరసనగా బీహార్‌లోని వందల రైల్వేస్టేషన్లవద్ద జూలై ఒకటవ తేదీన ప్రదర్శనలు జరపాలని భారతీయ జనసంఘం బీహార్ శాఖ నిశ్చయించినట్టు పాట్నా వార్త.

శుభవార్త!
27-6-62 ప్రారంభం
"హోటలు